# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 214, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 17 - అక్టోబర్ - 2024


### యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్..
## పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

గ్రూప్-1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి

వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకమైనది.




### శ్రీవారి భక్తులకు అలెర్ట్.. వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు..

ఏపీకి భారీ వర్ష సూచన తో టీటీడీ అప్రమత్తం

నేడు సిఫార్సు లేఖలు స్వీకరించమని ప్రకటన.. ఎందుకంటే

దక్షిణ కోస్తాలో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వార్నింగ్




### మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు విడతల్లో పోలింగ్

రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న






### బంగాళాఖాతంలో
## మరో 24 గంటల్లో వాయుగుండం

- దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం
- పశ్చిమ వాయవ్య దిశగా పయనం
- ఏపీలో మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు

అమరావతి: దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది రాగల 24 గంటల్లో ఇంకా బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించింది. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక, నైరుతి రుతుపవనాలు నేటితో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయని, నేటి నుంచి ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైనట్టు ఐఎండీ అమరావతి తెలిపింది.

# లిక్కర్ మాఫియా సూత్రధారి మీరు కాదా..

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది

మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లోనే ఎందుకు బెదిరింపులకు దిగారు

నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చింది

"నీకింత.. నాకింత" అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా?

చంద్రబాబును నిలదీసిన వైఎస్ జగన్




అమరావతి: లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయిందని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విమర్శించారు. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి చంద్రబాబు అని ఆరోపించారు. అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రైవేటుకు, తమ వారికి అప్పగించాలన్న నిర్ణయం అవినీతి కోసం వేసిన స్కెచ్ కాదా అని ప్రశ్నించారు. మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటు చేసి షాపులను కొట్టేయడం నిజం కాదా అని నిలదీశారు. రానున్న ఐదేళ్లలో పెద్దమొత్తంలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లతో అమ్మి, మీరు అనుమతిచ్చిన డిస్టలరీల ద్వారా అమ్మకాలు భారీ స్థాయిలో



పెంచేసి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచిన మాట వాస్తవమే కదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కొత్త మద్యం పాలసీపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా జగన్ పలు ప్రశ్నలను సంధించారు. మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లోనే ఎందుకు బెదిరింపులకు దిగారని చంద్రబాబును వైఎస్ జగన్ ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చిందని అడిగారు. "నీకింత.. నాకింత" అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా? మీరు ఇవన్నీ చేసిన తర్వాత




### కేబినెట్ విస్తరణపై
## జోరుగా చర్చ!

- మరోసారి ఢిల్లీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి..
- కొత్తగా పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి హస్తిన వెళ్లనున్నారు
- ఈ సారి పర్యటనతో కేబినెట్ విస్తరణపై క్లారిటీ రాబోతోంది
- హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలు పూర్తవడంతో తెలంగాణ కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం ఫోకస్

### పావురాలు, గుర్రాల దశ నుంచి
# ఈ స్థాయికి వచ్చాం

- రాడార్ కేంద్రానికి రేవంత్ రెడ్డి సహకరించారు
- రాడార్ స్టేషన్ కోసం 2,900 ఎకరాల భూమి అప్పగింత
- సీఎంతో కలిసి వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన
- పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలి
- కమ్యూనికేషన్‌లో పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం




హైదరాబాద్: వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరించారని, అందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నానని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ రాడార్ స్టేషన్‌కు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. అబ్దుల్ కలాం జయంతి రోజున ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. దేశ భద్రతకు వీఎల్ఎఫ్ స్టేషన్ కీలకమని, కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశ రక్షణకు ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం




- బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం
- ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు
- గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు
- తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా ?
- మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ ? ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా ?

### ఆ విషయంలో రాజకీయాలు
# చేయం... చేయనివ్వం..

వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం


దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదు

పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో కేంద్రంతో కలిసే ఉంటాం

### కేంద్రం వెంటే ఉంటాం




హైదరాబాద్: దేశ రక్షణ విషయంలో మేం రాజకీయాలు చేయం... చేయనివ్వమని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ...



## కృష్ణాకు మళ్లీ వరద .. 45 వేల క్యూసెక్కులు సముద్రం పాలు

- మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదికి మళ్లీ వరద
- శ్రీశైలం ప్రాజెక్టుకు 1,27,548 క్యూసెక్కుల వరద, ఔట్ ఫ్లో 77,821 క్యూసెక్కులు
- మత్స్యకారులు నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారుల హెచ్చరికలు

### ఏపీలో జిల్లాలకు ఇన్ఛార్జి మంత్రులను
# నియమించిన చంద్రబాబు...

**ఏ జిల్లాకు ఎవరంటే...!**

**విజయనగరం జిల్లాకు అనిత**

**మన్యం, కోనసీమ జిల్లాలకు అచ్చెన్నాయుడు**

**ఏలూరు జిల్లాకు నాదెండ్ల మనోహర్**



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో దూకుడు పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్ఛార్జి మంత్రులను నియమించారు.

జిల్లాల వారీగా ఇన్ఛార్జి మంత్రులు వీరే:

శ్రీకాకుళం - కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం - వంగలపూడి అనిత

పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాలు - అచ్చెన్నాయుడు

విశాఖపట్నం - డోలా బాలవీరాంజనేయ స్వామి

అల్లూరి - గుమ్మడి సంధ్యారాణి

అనకాపల్లి - కొల్లు రవీంద్ర

కాకినాడ - పి నారాయణ

తూర్పుగోదావరి - నిమ్మల రామానాయుడు

పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాలు - గొట్టిపాటి రవికుమార్

ఏలూరు - నాదెండ్ల మనోహర్

కృష్ణా - వాసంశెట్టి సుభాష్

ఎన్టీఆర్ - సత్యకుమార్ యాదవ్

గుంటూరు - కందుల దుర్గేశ్

బాపట్ల - కొలుసు పార్థసారథి

ప్రకాశం - ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు - మహ్మద్ ఫరూఖ్

కర్నూలు - నిమ్మల రామానాయుడు

నంద్యాల - పయ్యావుల కేశవ్

అనంతపురం - టీజీ భరత్

తిరుపతి, శ్రీ సత్యసాయి జిల్లాలు - అనగాని సత్యప్రసాద్

కడప - ఎస్ సవిత

అన్నమయ్య - బి.సి. జనార్దన్ రెడ్డి

చిత్తూరు - రాంప్రసాద్ రెడ్డి

# ఈ పంట నమోదు పై గ్రామసభ ఏర్పాటు -అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు




సిద్ధవటం, మండల్ రిపోర్టర్ –జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిద్ధవటం మండలం టక్కోలి రైతు సేవా కేంద్రంలో 2024 సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు పై తనిఖీ నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామసభలో ఏమైనా సందేహాలు ఉంటే ఫిర్యాదు ఇవ్వాలని ఆయన రైతులకు తెలియజేశారు. పంట సాగు లేకున్నా ఇతర వివరాలు తప్పుగా నమోదు చేసిన స్థానిక రైతు సేవ కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. రైతు సేవ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సీజన్లో పండించే పంటలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు... అలాగే సుబ్బరామిరెడ్డి సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించడం జరిగింది. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కోతకు సిద్ధంగా ఉన్న వరి దెబ్బతినే అవకాశం ఉంది కావున రైతులు అప్రమత్తంగా ఉండి వర్షం నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి రైతు సేవ కేంద్ర వ్యవసాయ సహాయకులు శ్రీ ఆకుల వంశీ శివ ఫణీంద్ర, నిమ్మకాయల ముని రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సింగరయ్య, చిన్నక్క, పల్లవి , ఐసిఆర్పీలు సుమలత, పద్మావతి, వరలక్ష్మి, ఉప్పు లక్ష్మీదేవి, పాల్గొన్నారు

## చెనికల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య సోదరుడు చెనికల మాధవరావు సతీమణి జయమ్మ దంపతుల జేష్ట పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి అన్నపూర్ణ, ఒంగోలు వాస్తవ్యులు మోదుబోయిన లక్ష్మీనారాయణ సతీమణి ప్రభావతి దంపతుల కుమారుడు చిరంజీవి మనోజ్ కుమార్ ల వివాహ వేడుకలు బుధవారము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల, మానం, నూతలపాటి కుటుంబ సభ్యుల ఆప్తమిత్రులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వధువు అన్నపూర్ణను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, చెనికల వెంగమ్మ, బంధుమిత్రులు గద్దగూటి వేమయ్య అండ్ బ్రదర్స్, నూతల పాటి వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్స్, నూతంగి నరసింహారావు అండ్ బ్రదర్స్ , మిరియం గురువయ్య,చెనికల చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు,డబ్బు కొట్టు కృష్ణ, తోడందుల వెంకటేశ్వర్లు,బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్, గడుపూటీ వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, నూతలపాటి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## కలగా మారిన వై.పాలెం నుండి పుల్లలచెరువు, త్రిపురాంతకం డబల్ రోడ్డు మరమ్మత్తులతో మమ అనిపిస్తున్న అధికారులు



ఎర్రగొండపాలెం ఇన్చార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : జిల్లాలో ఎనుకబడినటువంటి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నుండి పుల్లలచెరువు, త్రిపురాంతకం రెండు వరుసల రోడ్డు గత వైసిపి ప్రభుత్వం కలగానే మిగిల్చింది. పదేళ్లుగా ఆ రోడ్డు మరమ్మత్తులకు నోస్కోగా పోవడంతో ఈ రహదారులకు ప్రయాణం అంటేనే ప్రజలు విసిగిపోతున్నారు. గత పది సంవత్సరాల నుండి ఈ రోడ్డు గుంతల రోడ్లుగా తయారయ్యాయి. సంవత్సరానికి ఓసారి అక్కడక్కడ గుంతలు పూర్తి మమ అనిపిస్తున్నారు. అప్పటి వైయస్సార్ సిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దిగిపోయే వరకు అప్పటి మంత్రి ఆదిమూల సురేష్ ఎర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు, త్రిపురాంతకం రెండు మండలాలకు డబల్ రోడ్డు నిర్మిస్తామని హామీలు ఇస్తున్న మాటలు నీటి మూటలుగా తయారయ్యాయి. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడ రోడ్లు అక్కడ గుంతలుగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం రెండు వరుసలో రోడ్డు ఏమో కానీ కనీసం సింగిల్ రోడ్డు కూడా నిర్మించకుండా గత పాలకులు, చేతులు దులుపుకున్నారు.దీంతో ప్రజలు డబల్ రోడ్డు కలగానే మిగిలిపోతుందని అనుకుంటున్నారు. డబల్ రోడ్డు నిర్మిస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు కనీసం సింగిల్ రోడ్డు కూడ వేయలేకపోయారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం ప్రధానమైన రోడ్లు కావడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రెండు సంవత్సరాల ఒకసారి మరమ్మత్తుల పేరుతో అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. ఎప్పటికైనా కొత్త ప్రభుత్వం ద్వారా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు డబల్ రోడ్డు నిర్మించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## యర్రగొండపాలెం పట్టణంలో పల్లె పండుగ వారోత్సవాలు

### పట్టణంలో 1.40 కోట్లతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం రిపోర్టర్) : యర్రగొండపాలెం పట్టణంలో పండుగ వాతావరణంలలో పల్లె పండుగ వారోత్సవాలు జరిగాయి. పట్టణంలో 1.40 కోట్లతో వేగినాటి కోటయ్య బజారు, సాయిబాబా గుడిబజారు , ముస్లీం ల ఖబరస్థాన్ దగ్గర నిర్మించనున్న రెండు రహదారులతో పాటు వినుకొండరోడ్ కాకుమాను అపార్ట్ మెంట్ వద్ద రహదారులకు యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేసారు ,యర్రగొండపాలెం పట్టణ మరియు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో పట్టణంలో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. రాబోయే రోజులలో పట్టణంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రహదారుల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు గారు తెలిపారు... ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ అరుణాబాయి , పంచాయితీ కార్యాదర్శి రాజశేఖర రెడ్డితో పాటు ఆపార్టీ నాయకులు వేగినాటి శ్రీనివాస్ , తోటా మహేశ్ నాయుడు , కంచర్ల సత్యానారయణ గౌడ్ , కొత్తమాసు సుబ్రమణ్యం ,ముత్తులూరి మల్లిఖార్జున చారి చేకూరి సుబ్బయ్య , తదితరులు ఉన్నారు.

## ఘనంగా దుర్గాదేవి అమ్మవారి అన్నసమారాధన
### ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో – షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధి వడ్లపూడి లో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా దుర్గా గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న



సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం జగన్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఇంతమంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గోకాడ భాస్కర్, సంద్రనా సురేష్, కర్రీ అప్పారావు, మాటూరి రాము, కర్రీ మోహన్, బోండా అఖిల్, కర్రీ వంశీ,సేనాపతి మహాలక్ష్మి, శెట్టి భారతి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 18న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 30 లక్షలతో నిర్మాణం




నరసరావుపేట, రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్ ) సంతమాగులూరు మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామంలో ఈనెల 18న ఉదయం 10 గంటలకు 30 లక్షల రూపాయల తో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు. కానీ ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు తప్పనిసరిగా హాజర అవ్వాలనారు.

## అప్పికట్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, టౌన్ రిపోర్టర్ చైతన్య (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సిసి రోడ్డు శంఖుస్థాపన చేసిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ డి ఎల్ డి వో సువార్తమ్మ ఎంపిడిఓ బాబురావు,పిఆర్ఎఈ మోహన్ రావు గ్రామ సర్పంచ్ గుత్తికొండ రజిని–రాజేష్, ఇనగంటి గాంధీ మరియు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సాధ్యమైనంత త్వరలో నిలిచిన నీటిని తరలిస్తామన్నారు మునిసిల్ కమీషనర్ శ్రీ. జి. రఘునాథ రెడ్డి



బాపట్ల, టౌన్ రిపోర్టర్ చైతన్య, (శుభోదయం న్యూస్): బాపట్ల పురపాలక సంఘం నందు గల 24 వ వార్డు డ్రైవర్స్ కాలనీ నందు మునిసిపల్ కమీషనర్ శ్రీ. జి. రఘునాథ రెడ్డి గారు పర్యటించారు.లోతట్టు ప్రాంతమైనందున అధిక వర్షాల కారణంగా గృహాల మధ్యలో నిలిచిపోయిన వర్షపు నీటిని ఆయన పరిశీలించారు వాటిని తరలించే విషయమై సిబ్బందితో మాట్లాడారుఆ ప్రాంతమంతా పరిశీలించి అక్కడ వున్న ప్రజలతో మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో నిలిచిన నీటిని తరలిస్తామన్నారు ఎక్కువ రోజుల నుండి నీరు నిల్వ ఉన్నందున దోమలు వ్యాప్తి చెందకుండా యాంటి లార్వాల్ పిచికారి చేయాలనీ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, ప్రజారోగ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న భాజపా జిల్లా నాయకులు జయరాములు



అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ శ్రీ ఎద్దుల విష్ణుమూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్టహక్కు (ఆర్టీఐ) జిల్లా కన్వీనర్ జయరాములు మాట్లాడుతూ దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చొరవతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధికి రాష్ట్రంలోనే గ్రామాల్లో అత్యవసర సౌకర్యాలు మరియు మౌలిక వసతుల కల్పన కోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 19వ ఆర్థిక సంఘం సిఫార్సులు మేరకు మొదటి విడతగా తొమ్మిది జిల్లా పంచాయతీలు,615 బ్లాక్,పంచాయతీలు,12, 853 గ్రామ పంచాయతీలకు 395,5091 కోట్ల షరతులు లేని గ్రాంట్లు మరియు 593 ,2639 కోట్ల షరతులతో కూడిన గ్రాంట్లు మొత్తం కలిపి 988.773 కోట్లను విడుదల చేసిన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు.అదే విధంగా వీరు మాట్లాడుతూ ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పల్లె పండగ కార్యక్రమంతో ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసే దిశగా కదిరి ఎన్డీఏ కూటమి శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ అన్న ఆదేశాల మేరకు నేడు నంబుల పూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామ పంచాయతీకి సంబంధించి దాదాపు 20 లక్షల రూపాయలు నిధులు వచ్చిన సందర్భంగా పంచాయతీలో ఉన్నటువంటి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గూటిబైలు,ముక్కం వాండ్లపల్లి,గ్రామాల నుండి అటవీ ప్రాంతానికి గొర్రెలను మరియు మేకలను తోలుకు వెళ్లడానికి సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నటువంటి గొర్రెల కాపరుల విన్నపం మేరకు అటవీ ప్రాంతానికి వెళ్లే మార్గాన్ని చూపించాలని,అలాగే మన దిగువ గూటిబైలు గ్రామానికి స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎంపీడీఓ శ్రీ అంజనప్ప కి గ్రామస్తుల సమక్షంలో వివరించడం జరిగింది. ముక్కంవాండ్లపల్లి,తిరుమల దేవరపల్లి గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.పల్లె పండుగ గ్రామస్తుల సమావేశంలో ఏపీఓ చంద్రశేఖర్ ఎన్డీఏ కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ,మాజీ ఎంపీపీ శ్రీనివాసులు,డీలర్ నారాయణ స్వామి,గంగప్ప నాయుడు,కదిరప్ప నాయుడు భాస్కర్,దేవేంద్ర,లేపాక్షి,వీర భద్ర,రెడ్డప్ప,రమణ,గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం పాల్వాయి జంక్షన్ సమీపంలో మాచర్ల – గుంటూరు రహదారిపై చోటుచేసుకుంది. ప్రమాద వివరాలిలా ఉన్నాయి.. పాల్వాయి జంక్షన్ నుండి పాల్వాయిగేట్ లోని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరిన జవిశెట్టి శ్రీను (40)ను మాచర్ల నుండి గుంటూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. బస్సు ఒక్కసారిగా ఢీకొనటంతో శ్రీను తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు పొలం పనులు చేసి జీవనం సాగిస్తున్నాడు.మృతునికి భార్య వెంకటేశ్వరమ్మ, ఇద్దరు సంతానం ఉన్నారు. పోలీసులు ఘటనస్థలికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కాగా ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ డ్రైవర్ ముత్తయ్య పోలీసుల అదుపులో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తమ్మడపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లె మరియు గుర్రపుశాల గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులతో కలిసి మిరప,ప్రత్తి,కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కె.వి శేష రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు లో భాగంగా వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా నీటిని బయటికి పంపాలని తెలియజేశారు. అలాగే ప్రత్తి పంట అధిక తేమవలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవు, కావున ఇటువంటి పరిస్థితిలో మొక్కలు ఎర్రబడటం, వడలి పోవడం, ఎండిపోవడం జరుగుతున్నది, కావున దీని నివారణకు 20 గ్రాములు యూరియా లేదా 20 గ్రాముల పొటాషియం నైట్రేట్ మరియు 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ తో లీటర్ నీటి కలిపి 5 నుండి 7 రోజులు రెండు– మూడుసార్లు పిచికారి చేయవలెనని తెలియజేశారు. అదే విధంగా అదే ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు మూడు గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటి కలిపి రెండు– మూడుసార్లు 15 రోజులు వ్యవధిలో పిచికారి చేయవలెనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి , ఉద్యాన శాఖ అధికారి పి. ఆది రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ మాల్యాద్రి రైతు సేవ కేంద్రం సిబ్బంది షేక్.సూరజ్ బాషా, షేక్ వలి మరియు ఆయా గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో సత్తా చాటిన ధర్మవరం మానస నృత్య కళాకేంద్రం




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రవీంద్ర భారతి నందు దసరా నవరాత్రి ఉత్సవాలు ఆంగ్రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన మానస నృత్య కళా కేంద్రమును వారు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ఈ ఉత్సవాల కార్యక్రమాలలో మానస నృత్య కళా కేంద్రం గురువు మానస ఆధ్వర్యంలో అందరిని ఆకట్టుకునే విధంగా నృత్యాలను ప్రదర్శించారు. తదుపరి గురువు మానస కు నంది పురస్కారమును అక్కడి ఎంపీ కృష్ణయ్య చేతులు మీదుగా అందుకున్నారు. అదేవిధంగా పాల్గొనే వారందరికీ కూడా స్వర్ణ నంది అవార్డులను ఇస్తూ అందరినీ ఘనంగా సత్కరించారు. మానస ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో శిశు బృందం శ్రీ గౌరీ, శాన్వి స్వరూప్, సాహిత్య శేఖర్, రుత్విక పాల్గొన్నారు.

## మద్యం షాపుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి పది లక్షల వరకు నష్టపోయానని బాధితుడి ఆవేదన



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) :శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంటలో నూతన మద్యం షాపును ప్రారంభించిన కొన్ని గంటల్లోనే గుర్తుతెలియని వ్యక్తులు మద్యం షాపుపై దాడి చేసి, పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు షాపులోని తాళాలను బద్దలు కొట్టి సెక్యూరిటీని బెదిరించి బ్రాందీ బీరు బాటిల్లను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని, అదేవిధంగా కంప్యూటర్ ఇతర పరికరాలను కూడా ధ్వంసం చేసి సీసీ కెమెరాలు సైతం పగలగొట్టడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ లో చేరని వైన్ షాపులపై దౌర్జన్యం చేయడం జరిగిందని వైయస్సార్సీపీ నాయకుడుగా ఉన్న నా దుకాణం పై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. చట్టపరంగా తాను మద్యం దుకాణమునకు దరఖాస్తు చేసుకొని, జిల్లా అధికారులు కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. కూటమి పార్టీల మద్యం మాఫియా రెచ్చిపోయిందని తెలిపారు. సిండికేట్ లో చేరని మద్యం దుకాణదారులను బెదిరించడం షాపులను ధ్వంసం చేయడం పరిపాటిగా మారిపోయింది అని తెలిపారు. మద్యం సిండికేట్ లోకి తాను చేరేందుకు నిరాకరించడం వలన మంగళవారం అర్ధరాత్రి సమయంలో వైఎస్సార్సీపీ నాయకుడు బాలిరెడ్డి అను తనపై, దుకాణంపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 20 మద్యం దుకాణాలకు ఇటీవల టెండర్లను నిర్వహించి లాటరీలో విజేతల్లో తన పేరు కూడా ఉందని తెలిపారు. వీటిలో 80 శాతానికి పైగా కూటమి పార్టీల వారికే దుకాణాలు ఉన్నాయని, మిగిలిన 20 శాతము దుకాణాలు తతస్తులుగా వైసిపి సానుభూతిపరులుగా దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. నన్ను బెదిరించినట్లే నా మద్యం దుకాణం పై దాడి చేయడం జరగడం, నన్ను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ ఎన్డీఏ కూటమి నాయకుల చెరువుతోనే జరిగిందని వారు తెలిపారు. మద్యం దుకాణంలో ఉన్న పది లక్షల మద్యం స్టాకును ఇనుపరాడులతో దాడి చేసి మద్యం బాటిల్లను పగలగొట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా చేతికి అందినంత మద్యం దుకాణాలను కూడా దోచుకోని పదాలు కావడం జరిగిందన్నారు. స్థానికుల ద్వారా తాను సమాచారాన్ని అందుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని సందర్శించి దర్యాప్తుని చేపట్టారు. ఎన్డీఏ కూటమి దౌర్జన్యాలకు తాను భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో తనకు ఏడో నెంబర్ మద్యం దుకాణం తన మిత్రుడు కామిరెడ్డిపల్లి రవీందర్ రెడ్డి కి మూడవ నెంబర్ మద్య దుకాణము వేలంపాటలో దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. సిండికేట్ లో చేరాలని నాయకుల తీవ్రమైన ఒత్తిడి తెచ్చిన తాము బెదరలేదని తెలిపారు. ధనార్జన కోసం ప్రజలను పీడించడం కూటమి నాయకులు ఇకనైనా మానుకోవాలని వారు హితవు పలికారు. ఎన్ని ఇబ్బందులు భవిష్యత్తులో ఎదురైనా కూడా మద్యం దుకాణం నడిపి తీరుతామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం సిండికేట్ దారులపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని తెలిపారు. ఈ దాడికి సంబంధించి పోలీసులు సీరియస్గా తీసుకోగా సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ నియోజకవర్గంలో మద్యం సిండికేటులు, గొడవలు సృష్టించడం, నివారణ చర్యలు చేపట్టకపోవడం సరైన పద్ధతి కాదని, మాకు న్యాయం చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రభుత్వము తగిన చర్యలు వెనువెంటనే తీసుకోవాలని వారు తెలిపారు.

## ధర్మవరం ప్రెస్ క్లబ్ కు కేటాయించిన భవనాన్ని స్వాధీనం పరుచుకోవాలని

మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) యూనియన్ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గ ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ) : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో వివిధ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్న పాత్రికేయులు వినియోగించుకోవడానికి ధర్మవరం పురపాలక సంఘం ప్రభుత్వ భవనాన్ని ప్రెస్ క్లబ్ కోసం కేటాయించడం జరిగింది. గత 10 సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులందరూ వినియోగించుకుంటూ వస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కొందరు పాత్రికేయులు మా సంఘం రిజిస్ట్రేషన్ అయిందని, ప్రెస్ క్లబ్ మాకు సంబంధించిందేనని, మిగతా పాత్రికేయులతో సంబంధం లేకుండా ఓటింగ్ నిర్వహించకుండా ఏకగ్రీవంగా వారే అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొని, మిగతా పాత్రికేయులను సమావేశాలకు పిలవకుండా అగౌరవ పరుస్తూ, రాజకీయ నాయకుల వద్ద అధికారుల వద్ద తోటి పాత్రికేయులను వృత్తికి భంగం కలిగిస్తుండడం వల్ల, ధర్మవరం పురపాలక సంఘం వారి కేటాయించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని స్వాధీనపరుచుకోవాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దీనిపైన విచారణ చేసి తగు చర్యలు తీసుకునే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సంజయ్ కుమార్, ఆఫ్సార్,దొడ్డప్ప, నరసింహులు, గోవర్ధన్ రెడ్డి, బత్తినిమధుసూదన్, గణేష్,రాజు,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

సిఐటియు మండల కన్వీనర్

జే వి రమణ, కో కన్వీనర్ అయూబ్ కాన్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ : గోవర్ధనరెడ్డి (శుభోదయం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో గల శానిటరీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ ఎం ఈ ఓ లకు వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యందు పనిచేస్తున్న శానిటరీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తాము కోరడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 21వ తేదీ నాడు స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ఒకరోజు దీక్షలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. శానిటరీ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పి ఎస్ ఇ, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తాము చేపట్టి పోయే దీక్షకు ఎంఈఓ ద్వారా అనుమతి కూడా కోరడం జరిగిందని తెలిపారు. కావున శానిటరీ వర్కర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, కార్యదర్శి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన.....

గ్రామ సర్పంచ్

వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ అరుణ కుమారి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - ఇస్మాయిల్, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలంలో వెన్నెల పాలెం, గ్రామానికి పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, అలాగే ఎంపీటీసీ అరుణ కుమారి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో సమస్యలు గురించి నేరుగా పెందుర్తి ఎమ్మెల్యే వివరించిన సర్పంచ్ వెన్నెలఅప్పారావు. 33 లక్షల. వర్కు ఇచ్చినందున .గ్రామ సర్పంచ్ వెన్నెల అప్పారావు మరియు అరుణ కుమారి పాలకవర్గం సభ్యులు మహిళలు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఊర చెరువు కాలువ పూడికతీత

చర్యలు చేపట్టిన గ్రామ సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఊర చెరువుకు వెళ్లే కాలువలో పూడిక వలన నీటి ప్రవాహం నెమ్మదిగా వెళ్లడంతో కట్ట పై నీళ్లు ఊదుకోవడం జరిగింది. ఈ విషయం స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుర్తించగా వెంటనే స్థానిక గ్రామ సర్పంచ్ కూ%శీ%డ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య దృష్టికి తీసుకొని వెళ్లక వెంటనే స్పందించి జెసిబి ద్వారా కాలవలోని పూడికతీత కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఉర చెరువు కాలవ గొల్ల జయమ్మ , విజయ గోపాలకృష్ణ చౌదరి, మల్లంపాటి మాల్యాద్రి తోట వెంబడి ఉన్న కాలువ పూడికతో నీళ్లు వెళ్లలేని పరిస్థితి ఉండడంతో స్థానిక సర్పంచ్ కూ%శీ%డ్ల నాగేశ్వరి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కాలువలోని పూడిక తీయడంతో వర్షం ద్వారా వచ్చినటువంటి నీళ్లు చెరువుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ చల్లా నాగయ్య బ్రహ్మయ్య తదితరులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ముందస్తు చర్యల వలన రానున్న రెండు రోజుల్లో ఎంత పెద్ద వర్షం కురిసిన కట్ట తెగిపోకుండా నీళ్లు చెరువుకు వెళ్లే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే దారి వెంబడి ఉన్న చలచెట్లను కంప చెట్లను తొలగించడం జరిగింది. తీసుకున్నటువంటి ఈ చర్యలపై స్థానిక గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల, టౌన్ రిపోర్టర్ - చైతన్య, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం యాజలి, బాపట్ల మండలం అప్పికట్ల, బాపట్ల మండలం మర్రిపూడి, కర్లపాలెం మండలం దమ్మన వారి పాలెం,పిట్టలవానీపాలెం మండలం మంతెనవారిపాలెం, కర్లపాలెం మండలం బుద్దం గ్రామాలలో పల్లే పండుగ కార్యక్రమంలో పాల్గొని సిసి రోడ్లు శంఖుస్థాపన చేసిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## అనారోగ్యంతో మాజీ జెడ్పిటిసి మృతి



నరసరావుపేట, (శుభోదయం న్యూస్): సంతమాగులూరు మండలంలోని మాజీ జడ్పిటిసి చింత శ్రీదేవి 56 అనారోగ్యంతో బుధవారం కన్నుమూసారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఆమె మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య నివాళులర్పించి ఆయన కుటుంబానికి చాలా మృతి తెలియజేశారు. ఆయన వెంట కామేపల్లి టిడిపి నాయకులు సుబ్బారావు ఉన్నారు.

## మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచన...

లింగసముద్రం మండలం, (శుభోదయం న్యూస్ ): రాళ్లపాడు ప్రాజెక్టుకు ప్రస్తుతం 12 అడుగుల మేర నీరు చేరినది.. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరిగి అధికారులు నీరు కిందకు విడుదల చేసే అవకాశం ఉంది.. కావున ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గారు తెలియజేశారు..కావున మన్నేరు వాగు ప్రవహించే ఇరువైపుల ఉండే గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని, మన్నేరు ప్రవహించే బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన బడేవారిపాలెం ఎస్సీ కాలనీ వాసులు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు బడేవారిపాలెం ఎస్సీ కాలనీలో వర్షపు నీరు చేరి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కాలనీవాసులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులను అప్రమత్తం చేసి జెసిపి ద్వారా కాలువలు తీయించి వర్షపు నీటిని క్లియర్ చేయించారు. తాము చెప్పిన వెంటనే స్పందించి సైడ్ కాలువలు తీయించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వర్షంలో కూడా దగ్గరుండి పనులను పర్యవేక్షించిన తహసీల్దార్ అబ్దుల్ అమీద్, ఎంపీడీవో నాగేంద్ర దేవ్ కు కూడా కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.




## మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచన...



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు కు ప్రస్తుతం 12 అడుగుల మేర నీరు చేరినది.. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరిగి అధికారులు నీరు కిందకు విడుదల చేసే అవకాశం ఉంది.. కావున ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గారు తెలియజేశారు..కావున మన్నేరు వాగు ప్రవహించే ఇరువైపుల ఉండే గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని, మన్నేరు ప్రవహించే బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

## రాళ్లపాడు రిజర్వాయర్ని సందర్శించిన సబ్ కలెక్టర్:





లింగసముద్రం రిపోర్టర్ సురేష్ (శుభోదయం న్యూస్): బుధవారం సాయంత్రం ఐదు గంటలకు రాళ్లపాడు రిజర్వాయర్ని సందర్శించిన సబ్ కలెక్టర్ ఇన్ఫ్లో అవుట్ ఫ్లో వివరాలు తెలుసుకున్నారు రిజర్వాయర్ గేట్లు ఎత్తితే ఏ ఏ విలేజ్ లకు నీళ్లు వెళ్లే అవకాశం ఉంది అని అడిగి తెలుసుకున్నారు రాళ్లపాడు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాకుమాను మాధవరావు సిబ్బంది కొరత గురించి కాలువలు పూడికతీతలు,జంగిల్ క్లియరెన్స్ గురించి మేడంని అడితెలుసుకున్నారు.

## విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం



(శుభోదయంన్యూస్) బిట్రగుంట: బోగోలుమండలంతుఫాను ప్రభావితగ్రామాలలో ఎలాంటి విపత్కరపరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మండలఅధికారులబృందం సన్నద్ధంగాఉందని మండలతాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబు తెలిపాడు. బుధవారం మండలపరిషత్ అభివృద్ధిఅధికారి సుబ్రహ్మణ్యం, కావలిసర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావులతోకలిసి ముంగమూరుపిల్లివాగువంతెనవద్ద వరదప్రవాహానికిఅడ్డంగాఉన్న కంపచెట్లను జెసిబిసహాయంతో తొలగించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గతమూడు రోజులుగా మండలంలోకురుస్తున్న భారీవర్షాలకు వెంకటేశ్వరపాలెం అల్లిమడుగులమధ్య నేలకొరిగిన లెవెన్ కె.వి విద్యుత్ స్తంభాన్ని సంబంధితశాఖ ఎఇ జడరాయ ఆధ్వర్యంలో పునరుద్ధించామన్నారు. జువ్వలదిన్నెలోని మరోవిద్యుత్ స్తంభాన్నికూడామార్చడంజరిగిందన్నారు. మండలంలోనిలోతట్టు ప్రాంతాలను ఆయాపంచాయితీల ప్రత్యేకఅధికారులు, మండల అధికారబృందం నిత్యంపర్యవేక్షిస్తుందని, అవసరమైనచర్యలు తీసుకునేందుకు సిద్ధంగాఉన్నామన్నారు. పైకార్యక్రమంలో ఆయనతోపాటు పంచాయితీరాజ్ ఏ ఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు,బిట్రగుంటయసైభోజ్యానాయక్ మండల విస్తరణాధికారి నయుం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, లేళ్లపల్లి సుధీర్, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు,పంచాయితిసిబ్బంది, తదితరులుఉన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు :

తహశీల్దార్ మురాద్షావలీ



సిద్ధవటం, మండల రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : న్యూస్ ): తుఫాను ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని మండల తాసిల్దార్ మురాద్షావలీ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల కడప జిల్లా కలెక్టర్ లో తేటి శివ శంకర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మూడు బృందాలుగఏర్పాటు చేశామని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని మండల పరిధిలో ఏదైనా విపత్తు జరిగితే సిద్ధవటం జిల్లా ప్రతి హై స్కూల్లో వారికి ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేశామని పల్లె ప్రాంతాల్లో మా సిబ్బందిని అప్రమత్తం చేశామని పెన్నా నది వరద నీటిమట్టంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక ఇస్తున్నారని వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.

## డిసెంబర్ 15 లోపల పనులు పూర్తి చేయాలి ఉపాధి హామీ ఎపిఓ నరసింహులు



సిద్ధవటం, మండల రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ): పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలో అన్ని గ్రామపంచాయతీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండల పరిధిలో పలు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న రేకుల షెడ్డు నిర్మాణాలు డిసెంబర్ 15 లోపల పూర్తి చేయాలని ఉపాధి హామీ ఎపిఓ నరసింహులు అన్నారు ఈ సందర్భంగా ఆయన పల్లె వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని సంటిగారిపల్లె రాజంపేట గ్రామాల్లో బూసి వెంకటసుబ్బమ్మ అనే మహిళ పాడి రైతుకు రేకుల షెడ్డు నిర్మాణానికి1,85, రూపాయల వ్యవధితో భూమి పూజ కార్యక్రమం జరిగిందని, నంద్యాల రామలక్ష్మి అనే మహిళ రైతుకు రేకుల షెడ్డు నిర్మాణానికి 1,85, నిధులతో భూమి పూజ కార్యక్రమాలు జరిగాయని ప్రతి ఒక్కరూ డిసెంబర్ 15 లోపల పూర్తిచేయాలని అన్నారు.

## గత వైసిపి ప్రభుత్వంలో మద్యం అక్రమాలు రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కృష్ణ



సిద్దవటం, మండల రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): గత వైసిపి ప్రభుత్వం లో మద్యం అధిక రేట్లు పెంచి నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని కూటమి ప్రభుత్వం వచ్చాక మద్యం పాలసీ పై కొత్త మార్కు పడిందని ఆయన అన్నారు సిద్దవటం మండలం భాకరాపేట గాంధీనగర్ వద్ద బుధవారం శ్రీ కృష్ణ వైన్స్ షాపును ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం పాలసీ పై పేదవాని కుటుంబం పై పెను భారం పడకుండా మద్యం రేట్లు తగ్గే విధంగా రాష్ట్రంలో కొత్త పాలసీ తీసుకొని వచ్చారని గత వైసిపి ప్రభుత్వం లో మద్యం సేవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ ఖజానా లోటు ఉన్నా కూడా రాష్ట్రంలో ఉన్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని మద్యం అధిక రేట్లు అమ్మకుండా నూతన పాలసీ విధానం తీసుకొచ్చారని ఆయన అన్నారు గత వైయస్సార్ పాలనలో మద్యంలో కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు అధికారులు నిర్ధారించి విచారణ వేగవంతం చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ నందు ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు



విజయవాడ (శుభోదయం న్యూస్ )రిపోర్టర్ కృష్ణా రావు : రాజీవ్ నగర్ అమ్మవారి గుడి వద్ద దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కనకదుర్గ దేవాలయం కమిటీ వారి ఆధ్వర్యంలో 5000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కార్యక్రమానికి సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమం మొదలు పెట్టి, భక్తులకు స్వయంగా వడ్డించారు. అన్నదానం ద్వారా భగవంతుని సేవ చేస్తున్నట్లు అని, ఇది ఒక పవిత్రమైన దానధర్మం దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని అన్నదానం ద్వారా పేదలు, నిరుపేదలు మరియు ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించి అందరూ కలిసి భోజనం చేయడం వల్ల సమాజంలో ఐక్యత పెరుగుతుంది, అన్నదానం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి లభిస్తుంది అని. అన్నదానం ద్వారా మనం సమాజ సేవ చేయడంతో పాటు, ఆధ్యాత్మికంగా కూడా అభివృద్ధి చెందించవచ్చు అని, విజయవాడ కనకదుర్గమ్మ వారి దసరా శరన్నవరాత్రులు నిన్నటితో ఘనంగా ముగిశాయి, హంస వాహనం పై తెప్పోత్సవం తో అమ్మవారి ఆశీర్వచనాలు భక్తులు అందుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి, అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, దేవాదాయ శాఖ వారు భక్తులకు మంచి నీరు, అన్న ప్రసాదాలుతో పాటు అన్ని సౌకర్యాలు సమకూర్చారు, భక్తులను ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షోతో అలరించారు అని,రాష్ట్రానికి ఆలయాలకు పూర్వ వైభవం వచ్చింది అని, ఈ సందర్భంగా ఈరోజు కనకదుర్గ దేవాలయం కమిటీ వారు ఏర్పాటు చేసిన 5000 వేల మంది భక్తులకు అన్నదానం చేయడం అనేది చాలా సంతోషకరంగా ఉన్నదని బొండా ఉమా, తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లబ్బ వైకుంఠం, లబ్బ దుర్గా,బత్తుల కొండ,మోతుకురి కాశీం,పైడి శ్రీను,పెద్ది శ్రీను, బాజి, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు ప్రారంభించిన ఉమా



విజయవాడ (శుభోదయం )రిపోర్టర్ కృష్ణారావు : 60 డివిజన్ వాంబేకాలని మస్జిద్- ఎ- అసిరరి మసీదులో అయూబ్ ఖాన్ ఆద్వర్యంలో 500 మంది వృద్ధులకు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు చేతులమీదుగా ప్రారంభించి వారికి ఉచిత కళ్ళజోళ్ళు మందులు అందజేయడం జరిగినది. పేదలకు అత్యాధునిక పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలు చేయడంతో పాటు కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ప్రారంభించాం అని.బుధవారం సెంట్రల్ నియోజకవర్గం లోని వాంబే కాలనీలో మహిళలందరికీ కూడా ఉచితముగా టెస్టులు చేసి కంటి చూపు కోల్పోవడం అనేది చిన్న పిల్లల వద్ద నుండి ముసలి వారి వరకు పెద్ద సమస్యని ఈరోజు ఈ మెగా మెడికల్ క్యాంపు నందు కంటిచూపు పరీక్షలు కూడా నిర్వహించి అవసరమైన వారికి ఉచితముగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందని.. ఈ సెంట్రల్ నియోజకవర్గం లోనే కాక జిల్లా వ్యాప్తంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించి ప్రజలందరూ మెరుగైన వైద్యాన్ని అందుబాటులో ఉంచినది తెలుగుదేశం ప్రభుత్వమేనని తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం అందుబాటులో ఉంచి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అయూబ్ ఖాన్ ఆద్వర్యంలో ఈ కళ్ళజోళ్ళ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని వారిని బొండా ఉమా, అభినందించారు. ఈ కార్యక్రమంలో కంచి ధన శేఖర్, మల్లేశ్వరరావు, బేవర సూరి, మైనంపాటి సుబ్బలక్ష్మి, భుగత శ్రీరాములు, భాష, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి: పోలీస్ కమిషనర్

ప్రతినిధి - వేల్పులు మురళి (శుభోదయం న్యూస్ ): ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు అక్టోబర్ 25 తేది సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ధరఖాస్తుతో పాటు ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీఫ్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలి.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## రావినూతల చర్చి నిర్మాణానికి మంత్రి పొంగులేటి రూ.20వేల విరాళం



ఖమ్మం జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్ ): మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.

# బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై మంత్రుల సమావేశం

# పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హెూం మంత్రి అనిత



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న అన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివి ధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో 8 మంది రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవితమ్మ , అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హెూంమంత్రి అనిత పాల్గొన్నారు. ముందుగా బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మంత్రులకు వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు



యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాలను అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే బీసీ మంత్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.కులపరంగా, వ్యక్తిగతంగా దూషించిన చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఇందుకోసం ఇతర చట్టాలను అధ్యయనం చేయాలన్నారు. మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ, జగన్ హయాంలో బీసీలపై జరిగిన దాడులను చూసి వెనుకబడిన తరగతుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. చట్టం రూపకల్పనలో సెక్షన్లు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో బీసీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చట్టం రూపకల్పనలో వినియోగించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, చట్టం బీసీలకు రక్షణ కవచంలా ఉండాలన్నారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో మరిన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించాలన్నారు. అంతకు ముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ, బీసీల్లో ఎన్ని ఉప కులాలు ఉన్నాయి,వాటికి రిజర్వేషన్ల అమలు తీరుతెన్నులను వివరించారు. బీసీ రక్షణ చట్టంతో బీసీల్లో తీవ్రంగా వెనుబడిన కులాలకు మేలు కలుగుతుందన్నారు. వచ్చే సమావేశంలో న్యాయ నిపుణులు సలహాలు తీసుకుని పూర్తి వివరాలతో హాజరుకావాలని బీసీ సంక్షేమ అధికారులకు మంత్రులు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు మాధవీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్ట్ టూరిజం కోసం స్థల పరశీలిన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి -పోచయ్య :- (శుభోదయం న్యూస్ ):- నాగిరెడ్డి పేట్ మండలం లోని పోచారం ప్రాజెక్ట్ టూరిజం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం స్థలాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ , ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టును టూరిజం అభివృద్ధి లో భాగంగా స్థలాన్ని పరిశీలించారు.అనంతరం వెంకంపల్లి బ్రిడ్జి ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి,వైస్ చైర్మన్ బాబు రావు, నాగిరెడ్డి పెట్ మాజీ ఎంపీపీ రాజ్ దాస్,మాజీ ఎంపిపి సంజీవులు, తాండూర్ సర్పంచ్ సంగమేశ్వర్,సొసైటీ డైరెక్టర్ బన్సీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత అల్ప్రాజోలం పట్టివేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య :- (శుభోదయం న్యూస్ ):- లింగంపేట్ పోలీస్ వారికి



సూరాయిపల్లి గ్రామం లో రమేష్ గౌడ్ అనే వ్యక్తి నిషేధిత అల్ప్రోజోలం మరియు ఇతర రసాయన లతో కల్తీ కల్లు తయారు చేస్తున్నారని, నమ్మదగిన సమాచారం రాగా వెంటనే లింగంపేట్ ఎస్ఐ పబ్బ అరుణ్, హెడ్ కానిస్టేబుల్ రాజేందేర్, కానిస్టేబుల్ భైరవ ప్రసాద్, రమేష్, రామస్వామి, సంపత్ కుమార్ లు సురాయిపల్లి గ్రామంలో గల మహేశ్వరి రమేష్ గౌడ్ కి చెందిన కల్లు దుకాణంకి వెళ్లి గదిలో తనిఖి చేయగా, ఒక ప్యాకెట్లో అల్ప్రోజలం దొరికింది. అట్టి అల్ప్రోజాలం (30గ్రామ్స్ )ను స్వాదిన పరచుకుని, రమేష్ గౌడ్ ను విచారించగా తను అట్టి అల్ప్రోజాలంని తన బామ్మర్ది కలాలి సత్యనారాయణ తండ్రి సంగాగౌడ్, వయసు: 38 సంవత్సరాలు కులం గౌడ్స్ నివాసం రామక్కపల్లీ ,నా గిరెడ్డిపేట్ మండలం దగ్గర నుండి తీసుకుని వచ్చి దానితో కల్లు తయారు చేసి ప్రజలకి అమ్ముతున్నాను. అని తెలుపుతూ తను చేసిన నేరం ఒప్పుకున్నాడు. కల్లు దుకాణంలో నుండి అల్ప్రోజాలంను, రెండు కల్లు సిసాలను నిందుతుని దగ్గర నుండి ఒక సెల్ ఫోన్ స్వాదినపర్చుకున్నారు. మరో నిందుతుడు కలాలి సత్యనారాయణ గౌడ్, సత్యం గౌడ్ తెలుపుతూ మా బావ అయిన రమేష్ గౌడ్ కి దాదాపు రెండు సం!! రాల నుండి అల్ప్రోజాలం అమ్ముతున్నాను. అని తెలుపుతూ బుధవారం రమేష్ గౌడ్ కి అల్ప్రోజాలం ఇవ్వటానికి రాగా తనని పట్టు కోవటం జరిగింది. తన దగ్గర ఉన్న 20 గ్రాముల అల్ప్రోజాలంని నిందుతుని దగ్గర ఉన్న సెల్ ఫోన్ స్వాదిన పరచుకున్నాము. ఇద్దరి వద్ద నుండి మొత్తం 50 గ్రాముల నిషేదిత అల్ప్రోజాలంను , రెండు సెల్ ఫోన్ లు స్వాదిన పర్చుకుని కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కి పంపనైనది.లింగంపేట్ ఎస్ఐ అరుణ్, వారి సిబ్బందిని ఎల్లారెడ్డి డీస్పీ శ్రీనివాసులు వారిని అభినందించారు.

## అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి - శంకర్ (శుభోదయం న్యూస్ ): బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభించామని, వీటిని నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా టెండర్ దశలో ఉన్న 18 సబ్ సెంటర్ల పనులు త్వరగా ప్రారంభించే దిశగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని, మంజూరు చేసిన పనులను త్వరగా గ్రౌండ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య అడ్మిషన్లకు అక్టోబర్ 30కి పొడిగింపు

## దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వడ్లూరి రామచంద్రం



రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులు ,లైబ్రరీ సైన్స్,మాస్టర్ ఆఫ్ జెర్నలిజం.హెచ్ఆర్ఎం. సైకాలజీ,డిప్లమా ఇన్ కంప్యూటర్స్, యోగ, యోగ,పీజీలో సైన్స్ కోర్సులు. అక్టోబర్ 30 వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలు తెలిపారు.ఆఫ్లైన్లో, ఆన్లైన్లో కూడా అడ్మిషన్లకు అవకాశం కలదని,అలాగే సింగరేణి ఉద్యోగస్తులకు,ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఉద్యోగులకు మంచి అవకాశం కలదని పేర్కొన్నారు. మిగతా వివరాలకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 834138500. సంప్రదించగలరని తెలిపారు. అలాగే మంచిర్యాల,లక్షట్ పేట్,శ్రీరాంపూర్, మందమరి, ఎద్దపెల్లి, సుల్తానాబాద్, మంథని వారికి కూడా సువర్ణ అవకాశమని తెలిపారు.

## టియుసిఐలో ఇఫ్టు విలీనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ
## హైదరాబాదులో జరిగే విలీన సభను జయప్రదం చేయండి
## ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్–సురేష్, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని %×ఖీఖ% ఆఫీసు లో హైద్రాబాద్ లో జరిగే విలీన సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా %×ఖీఖ% రాష్ట్ర నాయకులు తోకల రమేష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మికవర్గ ఐక్యతకూ, సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికీ %×ఖీఖ% పరితపించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టీయుసీఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) మన దృష్టికి వచ్చింది. టీయుసీఐ నాయకత్వంతో గత సంవత్సరం కాలంగా, అనేక దఫాలుగా చర్చించింది. ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐఎఫ్‌ఎయును, టీయుసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు తీర్మానించారు. అక్టోబర్ 20, 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించాము. ఈ బహిరంగ ప్రకటన తర్వాత టీయుసీఐగా తెలంగాణలో కొనసాగుతుంది. దీనిని కార్మికులు, మిత్రులు అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. దశాబ్దాలుగా ఐఎన్టీయుతో అనుబంధం కొనసాగింది. ఐఎఫ్‌ఎయును వదులుకోవడం కూడా అంత సులభంగా లేదు. రాష్ట్రంలోని కార్మిక వర్గానికి పేగు బంధం లాంటిది. అయితే అదే పేరుతో 2,3 సంఘాలు కొనసాగుతున్నందున దాన్ని వదులుకొని, టీయుసీఐగా కొనసాగాలని నిశ్చయించాము. విలీననాంతరం మోడీ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లపై, సమాన పనికి సమాన వేతనం కోసం, కనీస వేతనాల జీవో సవరణకోసం రాబోయే ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఉద్యమించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నది. ఈ విషయాలన్నింటినీ చర్చించుకొని, భవిష్యత్ దిశా నిర్దేశంకై, దేశవ్యాపిత ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యానికై అక్టోబర్ 20, 2024న నిర్వహించే విలీన సభకు హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరుతున్నాంఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు అడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు ,ఇ.రాజేశ్వర్, తుళ్ల శంకర్,ఏం సమ్మయ్య, పి సదానందం, కలువల రాయమల్లు, మాటేటి పోషం, బొడ్డు లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి,(శుభోదయం న్యూస్) : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా ఈరోజు 1ఇన్. క్లైన్ లో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేర్కొన్నారు. ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ సి.హెచ్.పి పై జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు. గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు 20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్ , ఏజెంట్ రమేష్, ఫిట్ సెక్రటరీ ఐ ఎన్ టి యు సి రాజేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో కొత్తగా మొదలైన కొలువుల దందా




రామగుండం, మండలం రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కార్మిక క్షేత్రం స్థానిక ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో అధికారుల గతంలో చేసిన తప్పిదాన్నే మళ్లీ ఆర్ ఎఫ్ సి ఎల్ లో ప్రోత్సహిస్తున్న యజమాన్యం ఇలాంటి తప్పిదల వల్ల మళ్ళీ ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలయ్యే పరిస్థితి ఏర్పడబోతుంది. దీనిపై స్థానిక అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క బ్రోకర్లపై చర్య తీసుకోవాలని ఈ యొక్క కార్మిక క్షేత్రంలో కోరుకుంటున్నారు. డబ్బులకు పని పెట్టిస్తానని కంపెనీలో సంబంధిత కాంట్రాక్టర్ చెబుతున్నాడని సమాచారం. ఈ విషయాన్ని నిరుద్యోగులు గమనించి ఉద్యోగాలు ఉన్నాయని మాయమాటలు చెప్పి డబ్బులు గుంజే పరిస్థితి నెలకొని ఉన్నది. కావున నిరుద్యోగ యువత బ్రోకర్ల మాటలు, కాంట్రాక్టర్ల మాటలు నమ్మి మోసపోవద్దు. దీనికి బాధ్యత ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులుహెచ్చరిస్తున్నారు. అని తెలియజేస్తూ దీనికి పూర్తి సమాచారం త్వరలో ఆధారాలతో బయటపెడతామని కంపెనీల పని చేస్తున్న వ్యక్తులు సమాచారంఇవ్వడం జరిగింది.

## డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం, మండలం రిపోర్టర్ – తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం నగరంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ ఉన్న చివరి పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండంలోని 3వ డివిజన్ జంగాలపల్లి లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి వారం రోజుల క్రితం పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం నగరంలో మొత్తం 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టగా, 570 ఇళ్ళు పూర్తి చేసి పెయింటింగ్ జరుగుతుందని, 56 ఇండ్లు ప్లాస్టింగ్ దశలో ఉన్నాయని, 34 ఇండ్లలో ఇటుకల నిర్మాణం జరుగుతుందని అధికారులు వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం సంబంధించి పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని, పనుల వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని అన్నారు. అనంతరం రామగుండంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్దరణ కింద మంజూరు చేసిన పనులను వివిధ ప్రాతిపదికను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరానికి నిపుణులతో సమావేశం
## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



స్టేట్ బ్యూరో – కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): విజయవాడలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు, కాలుష్య రహిత నగరానికి ఆ ఆ రంగం నిపుణులతో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో తమ చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేస్ట్ వాటర్



ప్రాసెస్,పారిశుద్ధ్య నిర్వహణ మరియు నగరాభివృద్ధి దిశగా చర్చించారు. కాలుష్య రహిత సమాజానికి తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణకి మెరుగైన వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాస్మిక్ హిలోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఢిల్లీ సభ్యులు, కేజీ ఎంపీ పార్ట్నర్స్ నిపుణులు, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్య కుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## తమ్మడపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




ఎర్రగొండపాలెం ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లె మరియు గుర్రపుశాల గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులతో కలిసి మిరప,ప్రత్తి,కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేష రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు లో భాగంగా వర్షాలు తగ్గగానే వీలైనంత త్వరగా నీటిని బయటికి పంపాలని తెలియజేశారు. అలాగే ప్రత్తి పంట అధిక తేమవలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవు, కావున ఇటువంటి పరిస్థితిలో మొక్కలు ఎర్రబడటం, వడలి పోవడం, ఎండిపోవడం జరుగుతున్నది, కావున దీని నివారణకు 20 గ్రాములు యూరియా లేదా 20 గ్రాముల పొటాషియం నైట్రేట్ మరియు 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ తో లీటర్ నీటి కలిపి 5 నుండి 7 రోజులు రెండు– మూడుసార్లు పిచికారి చేయవలెనని తెలియజేశారు. అదే విధంగా అదే ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉన్నందున నివారణకు మూడు గ్రాములు కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటి కలిపి రెండు– మూడుసార్లు 15 రోజులు వ్యవధిలో పిచికారి చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో కూడా అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోకుండా పాటించవలసిన యాజమాన్య పద్ధతులు తెలియజేశారు. ఈ వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ మాల్యాద్రి రైతు సేవ కేంద్రం సిబ్బంది షేక్.సూరజ్ బాషా, షేక్ వలి మరియు ఆయా గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి ఆకలి తీరుస్తున్న శివం పౌండేషన్



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా శివం పౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతిరోజు గత మూడు సంవత్సరముల నుంచి ఆకలితో ఉన్నవారికి ఆకలి తీరుస్తూ వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలను లెక్కచేయకుండా ప్రతిరోజు ఒంగోలు నగరంలో వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు మానసిక వికలాంగులకు నిరాశయులకు శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా తిరిగి భోజనం పంపిణీ చేస్తున్న రు. ప్రపంచ ఆహార సూచికలో ఆకలితో మన దేశం 125 స్థానంలో ఉంది ఇప్పటికీ ఆహార అందక ఎందరో పేదలు ఆకలితో ఇబ్బందులు పడుతున్నారు . ఒంగోలు సంతపేటలోనిశివ శరణాలయంలో వృద్ధుల తోపాటు అక్కడికి వచ్చు పేదలకు మూడు పూటలా అన్నం పెట్టి కడుపు నింపుతున్నాము ధనవంతులు దాతృత్వంతో మీ కుటుంబాలలో ముఖ్యమైన రోజుల్లో శివం ఫౌండేషన్ ద్వారా ఈ నిరాశీయలకు అన్నం పెట్టి ఆర్థికంగా నిలవాలని కోరుతున్నాము.

## కాజీపేట దర్గాలో మొక్కులు చెల్లించుకున్న
## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్) : రామగుండం ఎమ్మెల్యే ఠాకుర్ మక్కాన్ సింగ్ బుధవారం తన మొక్కులు చెల్లించుకున్నారు. అతను నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో



గెలిపించాలని వరంగల్ ఉర్స్ దర్గాలో, కాజీపేట దర్గాలో మొక్కుకున్నారు. తాను శాసనసభ్యుడిగా గెలవడంతో మొక్కులు తీర్చుకోవడానికి వరంగల్ వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వరంగల్ ఉర్సు దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఉబేద్ బాబా ను కలిసి ఎమ్మెల్యే ఆశీర్వాదం పొందారు. అనంతరం కాజీపేట దర్గా వెళ్లి మొక్కులు సమర్పించి అక్కడి పీఠాధిపతి ఖుసురుపాష కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్,
## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎంఎల్ఏ జిఎంఆర్



గుమ్మడిదల: శుభోదయం న్యూస్) రిపోర్టర్ – డి భాస్కర్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని



వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 56 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, నరేందర్ రెడ్డి, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి గ్రామంలో బిజెపి మహా మెంబర్షిప్ డ్రైవ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ - డి భాస్కర్ : సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం మల్లెపల్లి పట్టణంలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ మండల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన మహా మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నరేన్ దేశ్ పాండే గొల్ల మల్లేశం సత్తెమ్మ రాష్ట్ర జిల్లా వివిధ మండలాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణాలుచేపట్టాలి!
## ఆలకూరపాడు గ్రామ ప్రజల వేడుకోలు!!

టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : టంగుటూరు అలకూరపాడు గ్రామాల మధ్య ఉన్న చప్టల్లోకి కొద్దిపాటి వర్షానికి కూడ ముసి నది నీరు ప్రవహించి నీరు నిలబడడం పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికరమైన పరిస్థితులు నిత్యం ఏర్పడుతున్నాయని, ఈ భారీ వర్షాలు కారణంగా మరీ ఎక్కువగా నీరు చేరడం జరుగుతుందని ఈ విషయం గురించి పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం జరిగిందని ఆయా గ్రామాల ప్రజలు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా ఆయా చప్టల్లోకి వర్షపు నీరు ఉధృతంగా రావడం కారణంగా, రాక పోకలకు ఇబ్బందికరంగా మారిందని కనుక వెంటనే పలుచోట్ల శాశ్వత బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి ప్రజల వెతలను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# పలు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పర్యటన!




టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఎస్ శ్రీనివాసరావు సహాయ వ్యవసాయ సంచాలకులు బి రమేష్ మండలంలోని కొణిజేడు కారుమంచి గ్రామాల్లో బుధవారం పర్యటించి ఆయా గ్రామాల్లోని రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జీ స్వర్ణలత ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు వారి సిబ్బంది మరియు రైతు నాయకులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఈనెల 18వ తేదీ నుండి రీ సర్వే సమస్యలపై గ్రామ సభలు
## జిల్లా సర్వే భూరికార్డుల సహాయ సంచాలకులు విజయశాంతి


శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో - పోతులయ్య (శుభోదయం న్యూస్): ప్రభుత్వ ఆదేశముల మేరకు రీసర్వే జరిగిన 161 గ్రామాలలో 18-10-2024 నుండి 04-11-2024 వరకు శ్రీ సత్యసాయి జిల్లా యందు రీసర్వే నందు సమస్యల గురించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు విజయశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆయా గ్రామసభలకు మండలతహసిల్దార్, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్, మండల సర్వేయరు, గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ సర్వేయరు, గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ హాజరవుతా రన్నారు మీ గ్రామమునకు సంబందించిన షెడ్యుల్ గ్రామాలలో టాం-టాం ద్వారా తెలియజేస్తారు.రైతులు వారి భూములకు సంబంధించి కొలతలలో గానీ విస్తీర్ణం లో గానీ సమస్యలు ఉంటే అర్జీ రూపంలో గ్రామసభ నందు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేయడమైనది. పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు మహర్షి వాల్మీకి జయంతి హాజరుకానున్న మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో - పోతులయ్య (శుభోదయం న్యూస్) : పెనుకొండ నియోజకవర్గం కేంద్రం పెనుకొండ పట్టణంబోయగేరి నందు గల వాల్మీకి విగ్రహం వద్ద నేడు మహర్షి వాల్మీకి జయంతి మంత్రి సవి తమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ సిద్దయ్య, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 09-00 గంటలకు మంత్రి సవితమ్మ పాల్గొని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం వాల్మీకి జయంతి ఉత్సవాలు నిర్వహించబడును, కావున పెనుకొండ మండల/పట్టణ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వాల్మీకి సోదరులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలయునని ప్రజల కోరు చున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పెనుగొండ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ , పెనుగొండ మండల కన్వీనర్ సిద్దయ్య లు పిలుపునిచ్చారు.

# నేడు కూడా పాఠశాలలకు సెలవులు..



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): ఈనెల 17వ తేదీన కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.

# విమానాలకు బాంబు బెదిరింపులు: మైనర్ బాలుడి అరెస్ట్, కారణం తెలిసి షాక్!




దేశ వ్యాప్తంగా మూడు విమానాలకు బాంబు బెదిరింపులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, విమానాలకు బాంబు బెదిరింపులకు పాల్పడింది ఓ మైనర్ బాలుడు కావడం గమనార్హం.ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్నాయుడు వెల్లడించారు. విమానాలకు బెదిరింపులు రావడంపై కేంద్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకుందని తెలిపారు.ముంబై నుంచి బయల్దేరిన విమానాలకు భద్రతా ముప్పు ఉందంటూ పోస్టు పెట్టిన ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాటి మూలాలు ఛత్తీస్గఢ్ నుంచి ఉన్నట్లు గుర్తించారు. ఓ వ్యాపారవేత్త కుమారుడు (17) సోషల్ మీడియాలో ఈ బెదిరింపు పోస్టులు పెట్టినట్లు గుర్తించారు. ఈ కేసులో సదరు వ్యాపారవేత్తకు సమన్లు పంపిన పోలీసులు.. నిందితుడైన మైనర్ ను అదుపులోకి తీసుకుని ముంబై తరలించారు.అయితే, నిందితుడు విమానాల బెదిరింపులకు ఎందుకు పాల్పడ్డాడో చెప్పిన కారణాలు మాత్రం పోలీసులను విస్తుపోయేలా చేశాయి. నగదు విషయంలో గొడవపడిన ఓ స్నేహితుడిని ఇరికించేందుకు ఈ బాలుడు ఇదంతా చేసినట్లు తెలిసింది. తన స్నేహితుడి పేరుతో ఎక్స్ ఖాతా ఓపెన్ చేసి.. ఆ అకౌంట్ నుంచి విమానాలకు బాంబు బెదిరింపు పోస్టులు పెట్టాడు. ఇలాగే మూడు విమానాలకు బాంబు బెదిరింపు సందేశాలు పోస్టు చేశాడు.ఎయిర్ లైన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి.. ఆ పోస్టుల వెనుక ఉన్న నిందితుడిని పట్టుకున్నారు. ఈ మేరకు బాలుడి తల్లిదండ్రులకు నోటీసులు ఇచ్చి.. బాలుడిని అదుపులోకి తీసుకుని జువైనల్ హోంకి తరలించారు. మిగిలిన విమానాలకు వచ్చిన బాంబు బెదిరింపు కాల్స్, మెసేజ్ లకు ఈ బాలుడికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జాతీయ రహదారిపై నిలిచిన కంటైనర్.. పటాన్చెరు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్



పటాన్చెరు అర్బన్,పటాన్చెరు మండలం ఇస్నాపూర్ ఎస్బీఐ మలుపు వద్ద జాతీయ రహదారిపై కంటైనర్, కారు ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో కంటైనర్ వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో జాతీయరహదారిపై నిలిచిపోయింది.దీంతో పటాన్చెరు వైపు వచ్చే రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయింది. కంటైనర్ను పక్కకు జరిపేందుకు సమయం పట్టడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ సిబ్బంది ఎట్టకేలకు ఆ వాహనాన్ని పక్కకు జరిపి రవాణాను పునరుద్ధరించారు.

## జనవరిలో అసెంబ్లీ, ఐకానిక్ భవనాలకు టెండర్లు.. సీఆర్డీయే భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీయే అథారిటీ 38వ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్ల కోసం నిర్మించిన అపార్ట్మెంట్ల వద్ద మిగిలిపోయిన పనుల కోసం రూ.524 కోట్లకు పాలనా అనుమతి ఇచ్చారు. 18 టవర్లుగా, 432 అపార్ట్మెంట్ల నిర్మాణం కోసం పనులు చేపట్టేందుకు పాలనా అనుమతి మంజూరు చేశారు.అమరావతిలో సీఆర్డీయే ప్రధాన కార్యాలయం జీ ప్లస్ 7గా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.160 కోట్లతో అనుమతి ఇచ్చారు. సీఆర్డీయే, ఏడీసీ, పురపాలక శాఖలోని అన్ని హెచ్ఓడీ కార్యాలయాలు ఈ భవనంలోనే వచ్చేలా నిర్మాణం చేపట్టనున్నారు. కొండవీటి వాగు, పాలవాగు నుంచి వచ్చే వరద నీటిని గ్రావిటీ కెనాల్లో వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. నెదర్లాండ్స్ నుంచి గ్రావిటీ కెనాల్కు సంబంధించిన డిజైన్లు కూడా తీసుకున్నారు. అదనపు వరదనీటి కోసం ఆరు చోట్ల రిజర్వాయర్లను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. డిసెంబరులోపు అన్ని పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తై పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ భవనాలకు సంబంధించిన పనులు 2025 జనవరికల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు.భేటీ అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గతంలో భూములిచ్చిన రైతులకు పది రోజుల్లో ప్లాట్లు కేటాయిస్తామని తెలిపారు. రాజధాని పరిధిలో జంగిల్ క్లియరెన్స్ దాదాపు పూర్తయిందన్నారు. భారీ వరదల దృష్ట్యా కరకట్ట రోడ్డును రీడిజైన్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# 'ట్రూడో రాజీనామా చేయాలి'.. కెనడా ప్రధానికి సొంత ఎంపీల నుంచే నిరసన సెగ!



ఇంటర్నెట్ డెస్క్: భారత్తో కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కు సొంత పార్టీలోనే నిరసన సెగ తగులుతోంది.ఆయన నేతృత్వం వహిస్తున్న 'లిబరల్ పార్టీ'కి ట్రూడో రాజీనామా చేయాలని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ ఎంపీ బహిరంగంగా డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికే ఆయన్ను చాలా భరించారని వ్యాఖ్యానించారు. భారత్-కెనడా )ల మధ్య దౌత్య వివాదం ముదిరిన వేళ ఈ కీలక పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై లిబరల్ పార్టీ ఎంపీ సియాన్ కాసే స్థానిక మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలో ట్రూడో వైదొలగాల్సిన సమయం ఆసన్నమైందనే వాదనతో ఏకీభవిస్తున్నానని అన్నారు. ఇదే విషయాన్ని స్పష్టంగా, గట్టిగా చెప్పదలచుకున్నానని అన్నారు.ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో ఎదురుదెబ్బ, కెనడియన్లతోపాటు సొంత పార్టీలో అసంతృప్తిని ఎదుర్కొంటున్న ట్రూడో.. పార్టీ నాయకత్వం నుంచి వైదొలగాలన్న వాదన పెరుగుతోంది. ఈ క్రమంలో ఎంపీ కాసే వాదనతో మాంట్రియాల్ ఎంపీ ఆంథోనీ హౌస్ఫాదర్ ఏకీభవించారు. పార్టీకి ట్రూడో నేతృత్వం వహించడం లేదా వైదొలగడంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఏడాది జూన్లో న్యూ బ్రన్స్విక్ ఎంపీ వేనె లాంగ్ కూడా ట్రూడో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరో ఎంపీ కెన్ మెక్డొనాల్డ్ కూడా ఆయన నాయకత్వాన్ని పునః సమీక్షించాలని పేర్కొన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఒట్టావా మాజీ ఎంపీ, ట్రూడో ప్రభుత్వంలో గతంలో మంత్రిగా పనిచేసిన కేథరిన్ మెక్కెన్నా కూడా పార్టీకి కొత్త నాయకత్వం కావాలని ఇటీవల పిలుపునిచ్చారు.

# రైతులకు మోదీ సర్కార్
## అదిరిపోయే దీపావళి గిఫ్ట్.. కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు!



మోదీ ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. దీపావళి కానుకగా రబీ సీజన్లో పంటల కనీస మద్దతు ధర ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మొత్తం ఆరు పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది.ఇందులో గోధుమ పంటకు క్వింటాల్ రూ.150, ఆవాల పంటపై క్వింటాల్కు రూ.300 చొప్పున పెంచింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం దిశగా పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్కు రూ.35 వేల కోట్లు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

### ఆరు పంటలకు పెంపు

రబీ పంటల సీజన్కు సంబంధించి నాన్ యూరియా ఎరువులకు రూ. 24,475 కోట్ల సబ్సిడీకీ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2025-2026 ఏడాదికి గోధుమతో పాటు ఆరు పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గోధుమపై క్వింటాల్కు రూ.150 పెంచడంతో గతంలో రూ.2275 గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కి పెరిగింది. ఆవాలకు రూ.300 పెంచగా గతంలో ఎంఎస్పీ ధర రూ.5650 ఉండగా.. ఇప్పుడు రూ.5950కి చేరింది.బార్లీకి క్వింటాల్కు రూ.130 పెంచడంతో గతంలో రూ.1850 ఉండగా ఇప్పుడు రూ.1980కి ఎంఎస్పీ పెరిగింది. శెనగలకు క్వింటాల్కు రూ.210 పెంచింది. దీంతో గతంతో ఈ పంటకు రూ.5440 ఉండగా తాజాగా రూ.5650కి చేరింది. పెసరకు క్వింటాల్కు రూ.275 పెంచగా.. గతంలో రూ.6425 ఉండగా ఇప్పుడు రూ.6700కు చేరింది. ఇక పొద్దు తిరుగుడు గింజలకు క్వింటాల్కు రూ.140 పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ పంట కనీస మద్దతు ధర రూ.5800 నుంచి తాజాగా రూ.5940కి చేరింది.

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా

ఇలా మొత్తంగా ఆరు పంటలకు మోదీ సర్కార్ కనీస మద్దతు ధరలను పెంచుతూ రైతులకు గుడ్న్యూస్ చెప్పింది. మరోవైపు ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో గంగా నదిపై కొత్త రైల్వే కమ్ రోడ్డు వంతెన నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.2,642 కోట్లు ఖర్చు చేయనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏను కూడా పెంచిన సంగతి తెలిసిందే.

# బెర్ముడా ట్రయాంగిల్
## నిజంగా డేంజరా..? సైంటిస్టులు ఏమంటున్నారు..?



సాధారణంగా జలాశయాల్లో, సముద్రాల్లో సుడిగుండాలు ఏర్పడుతుంటాయి. ఈ సుడిగుండం పరిధిలోకి ఎంత పెద్ద బోటు వెళ్లినా సరే అందులో మునిగిపోతుంటుంది. కాబట్టి, సుడిగుండాలు ఏర్పడే చోటులో కెప్టెన్లు జాగ్రత్త పడుతూ ప్రమాదం జరగకుండా చూసుకుంటారు.అయితే, ఓ ప్రదేశం మాత్రం ఇందుకు పూర్తి విభిన్నం. భారీ నౌకలే కాదు విమానాలు సైతం ఆ ప్రదేశానికి వెళ్లాలంటే ఓ భయం. ఎందుకంటే, ఇక్కడికి వెళ్లిన ఏ ఒక్క నౌక, పైనుంచి ఎగిరిన విమానం కూడా ఇప్పటికీ తిరిగిరాలేదు. ఆ ప్రదేశమే బెర్ముడా ట్రయాంగిల్.దీన్నే డెవిల్ ట్రయాంగిల్ అని కూడా అంటారు. అసలు ఇక్కడ ఏం జరుగుతుందనే విషయంపై ఇంతవరకు ఎవరికీ క్లారిటీ లేకపోవడం గమనార్హం. ఈ బెర్ముడా ట్రయాంగిల్ మిస్టరీ ఏంటో చూద్దాం.

### ఎక్కడ ఉంది?

బెర్ముడా ట్రయాంగిల్ అనే ప్రాంతం ఉత్తర అమెరికాలోని ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో ఉంది. ఫ్లోరిడాలోని మియామి అట్లాంటిక్ తీరం, బెర్ముడా, పోర్చుగల్కి చెందిన అజోర్స్ ద్వీపాల మధ్య విస్తరించి ఉంది. మూడు ప్రాంతాలను కలుపుతూ ట్రయాంగిల్ షేప్లో కనిపిస్తున్నందున దీనికి బెర్ముడా ట్రయాంగిల్ అనే పేరు వచ్చింది. ఈ ప్రదేశం గురించి ఎన్నో ఊహాగానాలు ప్రచారంలో ఉన్నాయి. శతాబ్దాల నుంచి వీటి మిస్టరీ మిస్టరీగానే మిగిలిపోతోంది. 1918లో 309 మందితో యుఎస్ఎస్ సైక్లోప్స్ అనే నావల్ షిప్ ఈ ఏరియాలో అదృశ్యమైంది. ఈ ఘటన ఆనాడు యావత్ ప్రపంచాన్ని షాక్కి గురిచేసింది. అప్పటినుంచే దీనిని ప్రమాదకర ప్రదేశంగా భావించడం మొదలు పెట్టారు.ఆ తర్వాత 1945లో 5 ఎయిర్క్రాఫ్ట్లతో కూడిన ఫ్లైట్ 19 అనే ట్రైనింగ్ మిషన్ గ్రూప్ ఆచూకీ కూడా ఇక్కడే మిస్సైంది. వీరిని కనిపెట్టడానికి పంపిన మరో ఫ్లైట్ కూడా తిరిగి రాలేదు. దీంతో పాటు మరో రెండు ఘటనలు కూడా జరిగాయి. 1948లో స్టార్ టైగర్, - 3 ఎయిర్క్రాఫ్ట్ ఇక్కడ కనిపించకుండా పోయాయి.

### చాలా డేంజర్

ఈ డెవిల్ ట్రయాంగిల్లో ఇప్పటివరకు ఎన్ని నౌకలు, విమానాలు అదృశ్యమయ్యాయనే విషయంపై కచ్చితమైన ఆధారాలు లేవు. కానీ, కొన్ని కథనాల ప్రకారం దాదాపు 1000కి పైగా షిప్లు, విమానాలు ఇక్కడ మిస్సయ్యాయి. కొన్నిసార్లు మాత్రమే ఈ ప్రదేశంలో శకలాలను గుర్తించగలిగారు. అయితే, అవి కూడా ఈ తప్పిపోయిన నౌకలు, విమానాలవనే క్లారిటీ లేదు. దీంతో ఇటు వైపు వెళ్లాలంటే పైలట్లను తెలియని భయం వెంటాడుతుంది.

### కారణం ఏమై ఉంటుంది?

బెర్ముడా ట్రయాంగిల్లో నౌకలు, విమానాలు అదృశ్యం కావడం వెనుక ఎన్నో కారణాలు ఉన్నాయి. ఇక్కడ అకస్మాత్తుగా తుఫానులు రావడం, వాతావరణం భయంకరంగా మారిపోవడం వంటివి ప్రధాన కారణాలు అని చెబుతుంటారు. సముద్రంలో ఏర్పడే సుడిగుండాలు, ఉపరితలంపై ఏర్పడే వాయుగుండాలు సైతం నౌకలను, విమానాలను లోనికి లాగేసుకుంటున్నాయనేది మరో వాదన.అయితే, శాస్త్రీయంగా వీటిని నిరూపించాల్సి ఉంది. అందుకే, చాలా మంది ఈ బెర్ముడా ట్రయాంగిల్ ప్రదేశాన్ని మరో ప్రపంచం లేదా ఏలియన్స్గా భావిస్తారు. హాలీవుడ్ సినిమాల్లో సైతం ఈ డెవిల్ ట్రయాంగిల్ని ఓ మిస్టీరియస్ ప్లేస్గా చూపిస్తారు. ఈ ప్రదేశంలోకి ఏదైనా ఎంట్రీ ఇచ్చిందంటే అది పైలోకానికి టికెట్ కొన్నట్లేనని చెబుతుంటారు.

## రైతులకు గుడ్ న్యూస్.. దీపావళి కంటే ముందే రైతు రుణ మాఫీ పూర్తి..!



**హైదరాబాద్, :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా సంవత్సరానికి రూ.15 ఇస్తామని పేర్కొంది. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో రైతులు తమకు రూ.2 లక్షలు రుణ మాఫీ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రుణ మాఫీకి చర్యలు చేపట్టింది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి ఆగస్ట్ 15 లోపు రుణ మాఫీ చేస్తామని తేల్చి చెప్పారు. తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల లోపు రుణ మాఫీ చేయాలంటే రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. మూడు దశల్లో మాఫీ చేస్తామని ప్రకటించారు. మొదటగా లక్షలోపు ఉన్న రుణాలు మాఫీ చేశారు. రెండో దశలో రూ.1.50 లక్షలలోపు రుణం మాఫీ చేశారు. చివరిగా రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేశారు. అయితే అందరికి రుణ మాఫీ చేయలేదు. రుణ మాఫీకి కేవలం రూ.18 వేల కోట్లకు పైగా మాత్రమే ఇచ్చారు. దీంతో చాలా మంది అన్నదాతలు రుణ మాఫీ కాలేదని ఆందోళన చెందుతున్నారు. బ్యాంకులు, అధికారులు చుట్టు తిరిగి అలిసిపోయారు. ఇక ఎమ్మెల్యేలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రశ్నిస్తున్నారు. ప్రతి పక్షాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. బీఆర్ఎస్ చలో ప్రజా భవన్ కు పిలుపునివ్వగా.. బీజేపీ రైతు హామీల సాధన దీక్షను చేసింది. దీంతో ప్రభుత్వం ఒత్తిడి పెరుగుతోంది. తాజాగా రుణ మాఫీ, రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందించారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు.దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే దసరా వరకు రుణ మాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ సాధ్యం కాలేదు. ఇప్పుడైనా రుణ మాఫీ చేస్తారా లేదా అని అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. అలాగే త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని తుమ్మల ప్రకటించారు.

# శ్రీవారి భక్తులకు అలర్ట్..

## జనవరి నెల శ్రీవారి దర్శన టికెట్లు విడుదల ఎప్పుడంటే..?



**అమరావతి,:** తిరుమల వెళ్లే ప్లానింగ్‌లో ఉన్న వారికి అదిరే గుడ్ న్యూస్. ఏంటని అనుకుంటున్నారా.. శ్రీవారి దర్శన టికెట్ల బుకింగ్‌కు రెడీగా ఉండండి. జనవరి నెల టికెట్లు విడుదల కానున్నాయి. అందువల్ల మీరు జనవరి నెలలో కొండకు వెళ్లాలని చూస్తే.. మాత్రం టికెట్లు విడుదల అయిన వెంటనే బుక్ చేసుకోవడం ఉత్తమం. ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో జనవరి నెలకు సంభందించిన దర్శన టిక్కెట్లు విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. మీరు తిరుమల వెళ్లాలని అనుకుంటే మాత్రం ఈ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఎందుకంటే ఈ టికెట్లు అలా వచ్చి ఇలా అయిపోతాయి. అంత ఫాస్ట్‌గా బుక్ చేసుకుంటారు. 19వ తేదీ నుంచి 21వ తేదీ ఉదయం వరకు లక్కీ డిఫ్ విధానంలో కేటాయించే ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం, ఉంజల్ సేవా, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవా టిక్కెట్లను టీటీడీ విడుదల చేయనుంది. అలాగే.. మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవా టిక్కెట్లు విడుదల చేయనుంది. 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షణ దర్శన టోకేన్లు విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు శ్రీవాణి దర్శన టిక్కెట్లు విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, వికలాంగుల దర్శన టిక్కెట్లు విడుదల చేయనుంది టీటీడీ. 24వ తేదీ ఉదయం 10 గంటలకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదులు కోటా విడుదల చేయనుంది టీటీడీ.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కి తప్పిన ప్రమాదం..!



**న్యూఢిల్లీ,:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్‌కుమార్‌కు పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలీకాప్టర్ ఉత్తరాఖండ్‌లోని పితోరాగర్ జిల్లాలో ర్యాలం అనే గ్రామంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ప్రతికూల వాతావరణ కారణంగానే ఈ సంఘటన చోటుచేసుకుంది. రాజీకుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఆది కైలేశ్ వైపు వెళ్తోంది. ఉత్తరాఖండ్ డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ విజయ్ కుమార్ జోగ్దాండే కూడా ఆయన వెంటే ఉన్నారు. ప్రతికూల వాతావరణం ఏర్పడటంతో హెలికాప్టర్‌ను మున్సియారిలో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా.. ఈసీ చీఫ్ రాజీవ్ కుమార్ అక్టోబర్ 15న మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా మహారాష్ట్రలో ఒకేదశలో నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా జార?ండ్‌లో నవంబర్ 13, 20న రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్




**హైదరాబాద్, :** బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి పది నెలల్లో రూ. 80,500 కోట్ల రికార్డు అప్పులు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలకు మంత్రి సీతక్క ట్విటర్ వేదికగానే కౌంటర్ వేశారు. తొమ్మిదిన్నరేళ్ళలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది మీరేనని.. అప్పుల వారసత్వానికి ఆద్యులే మీరంటూ సీతక్క ఫైర్ అయ్యారు. మీ హయాంలో అక్షరాల రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసారని, వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతి రోజూ రూ. 207 కోట్లు చెల్లించాల్సి వస్తోందని.. ప్రతి నెల సగటున 6 వేల కోట్ల ప్రజాధనాన్ని మీ అప్పుల కుప్పను కడగడానికే సరిపోతుందని కేటీఆర్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. అప్పుల అప్పారావు లాగా అందిన కాడల్లా అప్పులు చేసి.. రాష్ట్రాన్ని తిప్పలు పెట్టి, వడ్డీలతో ఆర్థిక వ్యవస్థ నడ్డి విరిచిన మిమ్మల్ని దేనితో కొట్టాలని నిలదీశారు. అప్పులు చాలవన్నట్లు వేల కోట్ల బకాయిలను మీరు చెల్లించలేదని, చేసిన పనులకూ బిల్లులు చెల్లించలేదని, 5 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, ఆరోగ్య శ్రీ బకాయిలు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు, సర్పంచులకు పెండింగ్ బకాయిలు, విద్యుత్ సంస్థలకు బకాయిలు, ఆర్టీసీకి బకాయిలు, గురుకుల భవనాల ఓనర్లకు అద్దె బకాయిలు, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధుల పెండింగ్..ఇలా ప్రతి శాఖలో వందల కోట్ల బకాయిలు పెట్టి.. ఇప్పుడు బుకాయిస్తే ఏలా అని ప్రశ్నించారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చ జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్ లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు, చెత్త పన్ను రద్దు, ఆలయాల పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నూతన పారిశ్రామిక విధానం, కొత్త మున్సిపాలిటీలలో పోస్టుల భర్తీ వంటి అంశాలపై చర్చించారు. ఏపీ క్లీన్ ఎనర్జీకి రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కి ఆమోద ముద్ర వేసింది. 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని రూపొందించారు. ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా పాలసీ తీసుకొచ్చారు. నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# వ్యవస్థను పట్టించుకోని వాదం దేనికి?



మనం కార్పొరేటుకి మానవవాదం నేర్పితే తన శ్రమ దోపిడీ సామ్రాజ్యాన్ని వదులుకోడు. కాబట్టి, మానవవాదం తీరిగ్గా ఉద్యోగాలు, పెన్షన్లు ఎత్తి నింపాదిగా జీవించే వర్గానికి బాగానే ఉంటుంది. ఆలోచనలను సంస్కరిస్తుంది. ప్రకృతి గురించి శాస్త్రీయమైన అవగాహన అద్భుతంగా అందిస్తుంది. అంతమాత్రాన ఈ వాదం సమాజంలో సమానత్వం తీసుకొస్తుందని మనం ఆశించలేం. సామాజిక విశ్లేషణ మీద, ఆర్థిక విశ్లేషణల మీద మనిషి జీవితాన్ని, మనిషికున్న దృక్పథాన్ని కూడా ఈ వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో మానవవాదం పరిశీలించే ప్రయత్నం చేసినట్లు కనిపించదు. ప్రకృతి గురించి చైతన్యమై శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నంత మాత్రాన ఆయా వ్యక్తులు ఒక పెద్ద వ్యవస్థాగతమైన జీవితాలను సమూహాలను ప్రభావితం చేయలేరు. పర్మనెంట్ ఉద్యోగులు విపరీతంగా తగ్గిపోయి, కాంట్రాక్టు ఉద్యోగులు విపరీతంగా పెరిగిపోయేటప్పుడు మానవవాదాలు ఈ దోపిడీకి పరిష్కారం ఇవ్వలేవు. ఈ విధానం వెనుక పొంచివున్న ప్రపంచీకరణ సామ్రాజ్యాన్ని, సామ్రాజ్యవాదాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం ఈ వాదం చెయ్యదు. ఎందుకంటే ఈ వాదం ఎప్పుడు కూడా ప్రకృతి దగ్గర ఆరంభమవుతుంది. ప్రకృతి దగ్గర ఆగిపోతుంది. అసాధారణమైన ప్రతిభను చూపిస్తుంది. ఈ వాదాన్ని అలవర్చుకున్న కార్యకర్తలకు ప్రకృతి విషయంలో అసాధారణమైన విజ్ఞానం, చైతన్యం ఉంటుంది.

చైతన్యం వస్తే ప్రపంచం మారిపోతుందా?

ప్రకృతికి సంబంధించిన విషయంలో, దేవుడికి సంబంధించిన విషయంలో హేతువాదం, మానవవాదం అద్భుతమైన అవగాహన అందిస్తుంది. సమాజానికి అశాస్త్రీయత నుంచి, శాస్త్రీయత వైపుగా తీసుకొనిపోవడానికి ప్రయత్నిస్తుంది. అందులో సందేహం లేదు. అయితే, మనిషి అజ్ఞానంలో ఉండడానికి మనిషి మాత్రమే కారణం కాదు. ప్రకృతి గురించి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నంత మాత్రాన ఆయా వ్యక్తులు సమాజాన్ని అన్ని విధాలా ఆరోగ్యకరంగా మార్చలేరు. వ్యవస్థాగత కారణాలు అనేకం ఉంటాయి. మెడికల్ శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందిందని మనం గర్వపడినా, పెద్ద వైద్యులంతా పట్టణాలు, నగరాల్లోనే ఉంటారు. అక్కడే వీరి వ్యాపారం నడుస్తుంది. వైద్య విద్యలో లక్షలు, కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన వైద్యుల నుంచి ఈ స్పందన తప్పదు. మరి గ్రామస్తులు రోగాలు వస్తే మూఢ నమ్మకాలు సహజమే కదా.. వారు షార్ట్ కట్ బాబాలనే ఆశ్రయిస్తారు కదా..! వ్యవస్థాగత విషయాల మీద హేతువాదం, మానవవాదం ధ్యానం ఇవ్వదు. మనుషులంతా మూఢ నమ్మకాలను విడనాడితే, ప్రకృతి మీద సరైన చైతన్యం సంపాదిస్తే వ్యవస్థ దానికదే బాగుపడుతుందని భావిస్తుంది. వీరే ఆ వ్యవస్థను బాగు చేసేస్తారు అని నమ్ముతుంది.

నేను బాగుంటే ప్రపంచమే బాగున్నట్లా?

అయితే, నేను బాగా ఉంటే ప్రపంచం అంతా బాగుంటుంది అనే తాత్విక సిద్ధాంతం ఎల్లవేళలా విజయం పొందదు. నేను టీచర్‌గా బాగా ఉద్యోగం చేసినా, నేను నా క్లాసులో బోధన బాగా చేసినంత మాత్రాన నా విద్యాసంస్థలో తగ్గిపోతున్న ఉపాధ్యాయులను నేను తీసుకొని రాలేను. ఆయా ఉపాధ్యాయుల పాఠ్యాంశాల బోధనలను నేను బోధించలేను. అలాంటప్పుడు నేను బాగా ఉన్నంత మాత్రాన నా ఆఫీసు, నేను పనిచేసే సంస్థ బాగయిపోదు. సామూహిక కృషి జరగాలి. అందుకు వ్యవస్థాగతమైన పరిష్కారాలు రావాలి. ఇలానే ప్రతి చోట జరగాలి. ఇక్కడ మానవవాదం పనిచేయదు. ఆర్థిక, సామాజిక, సోషలిస్టు చైతన్యం మాత్రమే ఒక విద్యా సంస్థను అయినా, ఒక దేశాన్ని అయినా సరైన దారికి తీసుకొస్తుంది.

మూలాల్లోకి వెళ్లని మానవవాదం..

గనుల పేర్ల మీద అడవులకు అడవులు నరికేసి వేల కొలది ఆదివాసీలను తమ స్థావరాల నుంచి తరిమేసే ప్రపంచీకరణ నేపథ్యంలో ఇలాంటి మానవ వాదాలు ఆయా ప్రజానీకానికి ఏ రకమైన ప్రయోజనాన్ని కూడా, ఏ రకమైన న్యాయాన్ని కూడా ఇవ్వవు. మానవ వాదాలు మరో వెయ్యి సంవత్సరాలు దేశాల్లో ఉన్నా సరే అవి సగటు మనిషికి న్యాయమైన జీవితాన్ని అందించడంలో సఫలం ఎప్పుడూ కావు. ఎందుకంటే అవి మూలం లోకి వెళ్లే ప్రయత్నం చేయవు. మానవ వాదుల మీద నాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ మానవవాదం ప్రపంచం సమస్యలకు పెనాసియా కాదు. ఇది ప్రకృతి దగ్గర మాత్రమే ఆగిపోతుంది.

యజమాని ఎప్పటికీ యజమానే..!

ఒక పెద్ద పరిశ్రమ లోపల యజమాని, కార్మికుడికి మధ్య ఏ రకమైన సంబంధం ఉంటుంది అనే విషయం విశ్లేషించడానికి ప్రయత్నించదు. జీవితాంతం యంత్రం దగ్గర పనిచేసినా కార్మికులు ఎందుకు కష్టల్లోనే ఉంటారో ఈ హేతువాదం, మానవవాదం అర్థం చెయ్యదు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలు ఎందుకు నలిగిపోయారో, కార్పొరేట్లు ఎందుకు మరింత పోగేసుకున్నారో ఈ వాదం పరిశీలించదు. ఈ యజమాని, ఆ కార్మికుడు మానవవాదం నేర్చుకుంటే, ప్రకృతి మీద సరైన చైతన్యం సంపాదించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని మానవవాదం అంటుంది. నమ్ముతుంది. కానీ, అలా సమస్య పరిష్కారం ఎప్పుడూ కాదు. యజమాని యజమానిలానే ఉంటాడు. కార్మికుడిని దోచుకు తినడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాడు.

వెయ్యేళ్లు దోపిడీ కొనసాగుతుంది..

ఆ యజమానికి ప్రకృతి మీద ఎంత చైతన్యం అందించినా సరే తన ఆస్తులు, తన విలాసాలని వదులుకోవడానికి ఎప్పుడు కూడా ప్రయత్నించడు. అలానే గనుల పేర్ల మీద పచ్చని ఆదివాసి ప్రాంతాల భూముల్లోకి యంత్రాలను తోసేసి పచ్చని భూముల్ని స్మశానవాటికలుగా మార్చేసి అక్కడి ప్రజలకు జీవించడమే కష్టం అయిపోయే పరిస్థితులు తీసుకొచ్చే బడా కార్పొరేట్ల మెదడులలో మనం మానవవాదం, నాస్తిక వాదం, ప్రకృతి మీద గొప్ప పరిశీలన ఎంత వేసినా సరే ఆ కార్పొరేట్లు అవకాశాలని వదులుకొని యంత్రాలను విడిచి పెట్టేసి బయటకు రారు. ప్రకృతి మీద చైతన్యం మాత్రమే సంపాదించుకుంటారు. ఇంతకుముందు చేసే మూఢనమ్మకాలతో కూడిన పనులు ఈరోజు చేయరు.. అంతే! వ్యవస్థ అలానే ఉంటుంది. ఈ మానవ వాదాలతో మరో వెయ్యి సంవత్సరాలు కూడా ఆ దోపిడీ అలానే కొనసాగుతుంది.

ప్రకృతి జ్ఞానం సరే.. సమానత్వం మాటేంటి?


మానవవాదం ప్రకృతి పరిశీలనలో అద్భుతమైన చైతన్యం అందిస్తుంది. ప్రకృతి మీద అద్భుతమైన చైతన్యం సాధించుకున్నంత మాత్రాన యుద్ధాలు ఆగిపోవు. ఆయుధాల పరిశ్రమలు ఆగిపోవు. దోపిడీ ఆగిపోదు. ఒక వ్యక్తి మానవతావాది అయినంత మాత్రాన తనకు ఉన్న అదనపు సొమ్ము ఇతరులకు ఇచ్చెయ్యడు. తన ఆస్తులు పేదలకు పంచడు. ఆ స్థానంలో పెట్టుబడిదారుడు ఉంటే తన ఉద్యోగులకు రోజుకు అయిదు వందల జీతం స్థలంలో మూడు వేలు చెయ్యడు. లేదా వెయ్యి మంది కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యడు. వ్యవస్థాగత మార్పులు రావాలి. ప్రకృతి దగ్గర ఉండిపోయిన హేతువాదం, మానవవాదం ఈ మార్పులు తేలేదు. శ్రమ దగ్గర ఏం జరుగుతుంది అనే విషయంలో మానవవాదం సీరియస్‌గా ఆలోచించదు. సోషలిస్టు చైతన్యం మాత్రమే అది సాధ్యం చేస్తుంది. సోషలిజం కూడా మంచి ఉన్నతమైన మానవవాదం. కానీ, సాధారణ హేతువాదం, మానవ వివాదం లాగా ఇది ప్రకృతి శాస్త్రం మీద మాత్రమే నమ్మకం పెట్టుకొని కూర్చోదు. ఆర్థిక పునాదుల్లోకి వెళ్లి పరిశీలిస్తుంది. పరిష్కారాల కోసం ప్రయత్నాలు చేస్తుంది. శ్రామికులకు అనుకూలంగా, రైతులకు అనుకూలంగా వ్యవస్థ మార్పుకి కృషి చేస్తుంది. వ్యక్తిగత విధానాలు కాకుండా, సామూహిక కార్యక్రమాల మీద ధ్యానమిస్తుంది. అవసరమైతే సమ్మెలను నిర్వహిస్తుంది. అందుకోసం ఆలోచిస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ ఇది గెలుస్తుంది. అప్పుడప్పుడు ఓడిపోతుంది. మరలా గెలుపు కోసం ప్రయత్నిస్తుంది. ఆర్థిక దోపిడీని తాకని మానవ వాదాలు మనిషికి ప్రకృతి జ్ఞానాన్ని ఇస్తాయే తప్ప సామాజిక సమానత్వాన్ని అందించలేవు. శ్రామికుడికి దోపిడీ నుంచి విముక్తి చేయలేవు.

# ఈవీబ్యాటరీల స్వాపింగ్

ఖాళీ బ్యాటరీకి బదులుగా ఫుల్ చార్జింగ్ ఉన్న బ్యాటరీని పొందొచ్చు

ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల స్వాపింగ్‌కుమార్గదర్శకాలను ప్రకటించిన కేంద్రం

సమయం ఆధారంగా యూనిట్‌కు రూ.3 నుంచి రూ.13 వరకు సర్వీసు చార్జీలు



ఇప్పటికేవిదేశాల్లోచాలా ప్రాచుర్యంపొందిన స్వాపింగ్ విధానం

హైదరాబాద్: ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) చార్జింగ్‌కు ప్రత్యామ్నాయంగా బ్యాటరీలను స్వాపింగ్(మార్పిడి) చేసే విధానం మనదేశంలోనూ అందుబాటులోకి రానుంది. ఇకపై బ్యాటరీ పూర్తిగా చార్జింగ్ అయ్యే వరకు గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. చార్జింగ్ పూర్తిగా లేకపోయినా, తక్కువ చార్జింగ్ ఉన్నా.. ఆ బ్యాటరీల స్థానంలో పూర్తి చార్జింగ్ ఉన్న బ్యాటరీలను చార్జింగ్ స్టేషన్లలో క్షణాల్లో స్వాపింగ్ చేసుకోవడానికి వీలు కల్పించింది. బ్యాటరీల స్వాపింగ్, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ కోసం తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను ప్రకటించింది. విదేశాల్లో ఈ విధానాన్ని ప్రస్తుతం అనుసరిస్తున్నారు. మనదేశంలో ఇప్పటికే బ్యాటరీ చార్జింగ్ స్టేషన్లను నిర్వహిస్తున్న వారు సైతం స్వాపింగ్ సేవలను ప్రారంభించుకోవచ్చు. ప్రస్తుత విద్యుత్ కనెక్షన్ ద్వారానే స్వాపింగ్ సేవలను అందించడానికి కేంద్రం వీరికి అవకాశం కల్పించింది.

### సర్వీసు చార్జీలపై సీలింగ్

ఈవీ చార్జింగ్ కేంద్రాల్లో ఏసీ/డీసీ చార్జింగ్‌కు వసూలు చేయాల్సిన సర్వీసు చార్జీలపై గరిష్ట పరిమితిని కేంద్రం ప్రకటించింది. జీఎస్టీ, భూమి ధరకు సంబంధించిన చార్జీలు వీటికి అదనం కానున్నాయి. యూనిట్ విద్యుత్ సరఫరా చేసేందుకు డిస్కంలు చేసే సగటు వ్యయంతో పోల్చితే చార్జింగ్ కేంద్రాలకు సరఫరా చేసే విద్యుత్ టారిఫ్ అధికంగా ఉండరాదని కేంద్రం స్పష్టం చేసింది. 2028 మార్చి 31 వరకు దేశ వ్యాప్తంగా ఇవే సర్వీస్ చార్జీలు, టారిఫ్‌ను అమలు చేయాలని స్పష్టం చేసింది. సగటు సరఫరా వ్యయంతో పోల్చితే ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 0.7 రేట్లు, సాయంత్రం 4 నుంచి ఉదయం 9 గంటల వరకు 1.3 రేట్ల అధిక వ్యయంతో చార్జింగ్ కేంద్రాలకు డిస్కంలు విద్యుత్ సరఫరా చేయాలని సూచించింది. ఈవీ చార్జర్ల కోసం సబ్ మీటర్లను సరఫరా చేయాలని డిస్కంలను కోరింది.

### 3 రోజుల్లోనే కరెంట్ కనెక్షన్


ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంటే మెట్రోపాలిటన్ నగరాల్లో కేవలం 3 రోజుల్లోనే కొత్త విద్యుత్ కనెక్షన్ జారీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ఇతర మున్సిపాలిటీల్లో 7 రోజుల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 15 రోజుల్లో, కొండలున్న గ్రామీణ ప్రాంతాల్లో 30 రోజుల్లో, సబ్‌స్టేషన్లు, విద్యుత్ లైన్లు వంటి సదుపాయాలు కల్పించాల్సి ఉంటే 90 రోజుల్లో విద్యుత్ కనెక్షన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం చేస్తే ఎలక్ట్రిసిటీ రైట్స్ ఆఫ్ కన్జ్యూమర్స్ రూల్స్-2020 ప్రకారం దరఖాస్తుదారులకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ పంపిణీ సంస్థకు స్పష్టం చేసింది.

### ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం, ప్రభుత్వ రంగసంస్థలు తమ స్థలాలను ప్రభుత్వ/ప్రైవేటు సంస్థలకు చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం రెవెన్యూ షేరింగ్ మోడల్ కింద అందించాలని కేంద్రం సూచించింది. స్థలం ఇచ్చినందుకుగాను ప్రతి యూనిట్ విద్యుత్ చార్జింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో రూపాయిని వాటాగా తీసుకోవాలని చెప్పింది. తొలుత 10 ఏళ్ల లీజుకు స్థలాలను కేటాయించాలని కోరింది. చార్జింగ్ కేంద్రాలఏర్పాటుదారులకు కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలను అందించాలని సూచించింది.

# పొదుపు సంఘాలకు మంచి రోజులు

పేదరిక నిర్మూలన, తద్వారా సమ్మిళిత వృద్ధి సాధనకు ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెడుతూనే ఉన్నాయి. వీటిలో సూక్ష్మరుణ సాయం గ్రామ స్వయంసహాయక సంఘాలకు అందించడం ఒకటి. ఈ సంఘాలు 10-15 మంది మహిళలతో ఏర్పడ్డ ఒక సమూహం. పొదుపు సంఘాలని కూడా వీటిని అంటారు. తొలుత ఈ సంఘ సభ్యులు వీరు పొదుపు చేసుకున్న సొమ్ము నుంచి అవసరాన్ని బట్టి అంతర్గత రుణాలు తీసుకుంటారు. ఈ సభ్యుల నెలవారీ పొదుపు, అంతర్గత రుణాల చెల్లింపులు, సమావేశాల ఏర్పాటు తీరు, బుక్ కీపింగ్ వంటివి సవ్యంగా ఉంటే మొదటిసారి బ్యాంకు మితంగా సంఘం పేరుతో మంజూరు చేస్తుంది. ఈ అప్పును సంఘం క్రమం తప్పకుండా చెల్లిస్తే, ప్రభుత్వమే వడ్డీలో కొంత భాగాన్ని లేదా పూర్తి వడ్డీని వారి తరపున బ్యాంకుకు చెల్లిస్తుంది. గత ప్రభుత్వం నీరుగార్చిన ‘ఉన్నతి’ పథకాన్ని పునః ప్రారంభించి, దానిని తిరిగి పి.ఎం అజయ్ పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అనుసంధానించడం, తద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళల వడ్డీ భారం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చేయడం దీనికి ఒక చక్కటి ఉదాహరణ. బ్యాంకు రుణాలతోను, అంతర్గత రుణాలతోను మహిళలు చిరువ్యాపారాలు చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. కొంతమంది భారీ స్థాయిలో ఉమ్మడిగా ఉత్పత్తి కార్యకలాపాలు చేపడుతూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. తమ ఉత్పత్తులను సంతలు, రైతు బజార్లు, డ్వాక్రా బజార్లు, ఎగ్జిబిషన్లు, ఇళ్ల వద్ద అమ్ముతున్నారు. మరికొంతమంది తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తూ విశేష లాభాలు ఆర్జిస్తున్నారు. మహిళలు సొంతంగా ఎదగడానికి డీఆర్‌డీఏ- వెలుగు శాఖ ఆదాయాన్ని సృష్టించే పలు వ్యాపార కార్యక్రమాలను చేయిస్తుంది. నూతన సంవత్సరానికి పూలబొకేలు, కోవెళ్లకు పూలదండలు, ఇతర సామాగ్రి తయారీ చేసి రాబడి పొందేలా శిక్షణ ఇస్తుంది. బోగి పండగకు పిడకల తయారీతో పాటు సీజనల్ వ్యాపారాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలనేది ప్రభుత్వ లక్ష్యం. కొందరు ఈ విధంగా సంపాదించిన ఆదాయంతో నవీన గృహోపకరణాలను కొనుగోలు చేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకుంటున్నారు. ఈ సంఘాల వల్ల నిరక్షరాస్యులు అక్షరాస్యులయ్యారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకంతో వీరు లబ్ధి పొందడమే కాకుండా జన్మభూమి, ఇసుకరేవుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు వంటి వాటిలో చురుకుగా పాల్గొనేవారు. తాజాగా ఎల్‌ఈడీ బల్బుల తయారీ, డ్రోన్ల వినియోగం- రిపేర్లు, ప్లంబింగ్ పనులు వంటి వాటిలో శిక్షణ తీసుకుని ఆదాయం పొందుతున్నారు.




చాలా స్కూళ్లలో పిల్లలకు అల్పాహారం, మధ్యాహ్న భోజన తయారీ వంటివి మహిళలే నడుపుతున్నారు. కొవిడ్ కాలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాస్కులు, శానిటైజర్లు వంటివి ఈ గ్రూపులే సరఫరా చేశాయి. దేశవ్యాప్తంగా 26,312 గ్రూపులు రేషన్‌షాపులు నిర్వహిస్తున్నాయి. ఇటీవల బుడమేరు వరద బాధితులకు అక్షయపాత్ర సంస్థ తరపున ఆహార ప్యాకింగుకు ఈ మహిళలు రాత్రింబవళ్లు ఉచితంగా సేవలందించారు. ఏయే గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఘాలు విజయవంతంగా నడుస్తున్నాయో, అక్కడ పేదరికం తగ్గింది. వడ్డీవ్యాపారుల బెడద పూర్తిగా పోయింది. ఇటీవల జరిగిన జి-20 సమావేశంలో మహిళా భాగస్వామ్య అభివృద్ధిని దేశాలు తమ నాలుగు ప్రాధాన్యతల్లో ఒకటిగా చేర్చడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే డ్వాక్రా రాయితీ రుణాలపై కీలక ముందడుగు వేసింది. జీవనోపాధి కల్పనకు కేంద్ర పథకం ‘పి.ఎం అజయ్’ను అనుసంధానించి డ్వాక్రా సంఘాలలోని ఎస్సీ మహిళలకు 50 శాతం లేదా గరిష్టంగా 50 వేలు రాయితీ రుణాలివ్వనుంది. ఇందులో భాగంగా లక్ష నుంచి మూడు లక్షల వరకు రుణాన్ని అందించనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వారికిచ్చే సున్నా వడ్డీ రుణాల పరిమితిని రెండు నుంచి ఐదు లక్షలకు పెంచడం గమనార్హం. ఇంకోపక్క ప్రభుత్వం ఈ సంఘాలను స్వయం ఉత్పత్తి వ్యాపార కేంద్రాలుగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ఈ సంఘాల ద్వారా చెత్త నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విధంగా ఏపీ సర్కారు గ్రామీణ మహిళలను వాళ్ల కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా, వారికి ఆర్థిక భరోసా కల్పించేలా పలు చర్యలు ప్రారంభించింది.